


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 10+4 వెల: 6.50









పార్లమెంటులో మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, నిర్మలాసీతారామన్, జైశంకర్, జెపి నడ్డా, గడ్కరి, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

>> ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవి కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను అనుసరించి 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి.
నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరగా 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

>> చేస్తోందని, తమ అయిదేళ్ల పాలనలో ఈ కాలేజీలను సక్రమంగా నిర్వహించి ఉంటే పిపిపి మోడల్ అవసరమే ఉండేది కాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. రాయలసీమకు అక్రమ మద్యం, నిధుల బదిలీ వంటి అంశాల్లో కేతిరెడ్డి వెంకట్రెడ్డి పాత్రపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి, ప్రజల ఆశీర్వాదం కారణంగానే రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ అభివృద్ధి పథంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహాసభ ద్వారా రాష్ట్రంలోని 5 కోట్లు 30 లక్షల ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

>> మారుతున్నాయి. నగరంలో 27 కిలోమీటర్ల పరిధిలో ఏలూరు, బందర్, రైవస్ కాలువలు, 15 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తోంది. వీటిలో చెత్తా చెదారం వేయడం దోమల వ్యాప్తికి దారితీస్తోంది. ఒకట్రెండు రోజులైనా జ్వరం తగ్గనివారు, వైద్యులను సంప్రదిస్తున్నారు. విజయవాడలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలతో తాగునీరు కలుషితమవుతోంది. దీనివల్ల కూడా జ్వరాలు పంజా విసురుతున్నాయి. జీజీహెచ్‌లో రోజూ 40 నుంచి 50 ఓపీ కేసులు వైరల్ జ్వరాలవే నమోదువుతున్నాయి. సగటున రోజుకు 28 ఇన్ పేషెంట్లను చేర్చుకుంటున్నారు. వర్షాకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.
ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ బారినపడితే ప్రాణాపాయం ముప్పు ఎక్కువ ఉంటుంది. ముందుగానే గుర్తించి అప్రమత్తమవ్వకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రధానంగా ప్లేట్‌లెట్స్ పడిపోవడం, శరీర వ్యాధి నిరోధక వ్యవస్థపై దాడి చేయడం జరుగుతుంది. డెంగీకి కారణమయ్యే దోమలు మంచినీటిలో పెరుగుతాయి. ప్రధానంగా వర్షం పడినప్పుడు ఇళ్లకు చుట్టుపక్కల ఉండే ఖాళీ పాత్రలు, కుండీల్లో నీరు చేరి వాటిలో డెంగీ దోమలు పెరుగుతుంటాయి. మురికి కాల్వల దగర ఇవి తక్కువ ఉంటాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో వారాల తరబడి చికిత్స కోసం చేరి ఆర్థికంగా, శారీరకంగా ఎన్నో కుటుంబాలు చితికిపోయాయి. విజయవాడలో ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులను బాధితులు ఆశ్రయిస్తుండగా పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం వస్తున్నారు. ప్రజలు వర్షాకాలం వేళ తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాలు రాకుండా అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు కాచి వడబోసిన నీటిని తాగడం మంచిదని సూచిస్తున్నారు. ఇక ఇంతగా విషజ్వరాలు ప్రబలుతుంటే ఆరోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే అభియోగాలున్నాయి. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లులు ఫీవర్ సర్వేలు చేయడం లేదు, పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన మందులు లేవు.

## పిఎస్ఆర్, కాంతి రాణాల
# సస్పెన్షన్ పొడిగింపు

>> ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనపై కూడా మరో 6నెలలపాటు పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూకమిటీ తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

>> టన్నులకు పెరిగింది (8 శాతం వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. ఈ రంగాల్లో ఆదాయం మరింతగా వృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సీఎం అన్నారు. కీలకంగా ఈ రంగాల్లో సుస్థిర ఆదాయ వృద్ధి మరింతగా ఉండాలన్నారు. అనుకున్న టార్గెట్స్ ఈ రంగంలో ఉండాలన్నారు. మైనింగ్ క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54 శాతం వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93 శాతం వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57 శాతం వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. ఈ క్రమంలో ఈ రంగంలో ఆదాయం మరింత రెట్టింపు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. హోటళ్లు, రవాణా పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92 శాతం వృద్ధి), రియల్ ఎస్టేట్ ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70 శాతం వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08 శాతం వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1 శాతం వృద్ధి)గా ఉంది. సేవారంగంలోను తగిన దృష్టిని పెడితే ఆదాయం వృద్ధి ఉంటుందన్నారు. ఆదాయం బాగా పెరిగితే సంక్షేమం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 1500 కోట్ల తక్షణసాయం

>> ప్రధానిమోడీ ప్రశంసించారు. వరద నష్టాలను అంచనావేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లోపరనయటించాయి. ఈ క్రమంలో కేంద్ర నివేదికలతోరాష్ట్ర ప్రభుత్వం అందించిన విజ్ఞప్తుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు.

## వారం - వర్జ్యం

10-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ మ.3.38
రేవతి సా.4.03
వర్జ్యం : ఉ.10.19-11.47
దు.ఉ.11.41-మ.12.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.5.15-5.45
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెలకొంటుంది.

**వృషభం:** కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు.

**కర్కాటకం :** విదేశీయానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందుడుగు వేస్తారు.

**సింహం:** జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు.

**కన్య :** విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చుచేస్తారు.

**వృశ్చికం:** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరుగడిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

**కుంభం:** ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించటం మేలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

>> ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి పిసి మోడీ తెలిపారు. 152 ఓట్ల మార్జిన్ అంటే ఉపరాష్ట్రపతి ఎన్నికలో అతితక్కువ మెజార్టీ అనే చెప్పాలి. 2022లో జగదీప్ ధన్‌కర్ ప్రత్యర్థి మార్గరెట్ ఆల్వాను భారీమెజార్టీతో ఓడించి గెలిచారు. గడచిన ఆరు ఉరాష్ట్రపతి ఎన్నికల్లో అన్నింటికంటే ఎక్కువ ఓట్లు సాధించారు. యానకు 528 ఓట్లు రాగా ఆల్వాకు కేవలం 182 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగిందని చెపుతున్నారు. కనీసం 19 మంది ఎంపిలు ఎన్డీయే అభ్యర్థికి ఓటువేసినట్లు ఇండియా కూటమి అనుమానిస్తోంది. కాంగ్రెస్ పార్టీ 315 మంది విపక్ష ఎంపిలు తమకు ఉన్నారని ప్రకటించినా కేవలం 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. చెల్లని 15 ఓట్లు ఇండియాకూటమి ఖాతాలోనే వేస్తున్నారని ఆరోపించింది. ఈ ఎన్నికలో 13 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. బిజుజనతాదళ్ ఏడుగురు, భారత రాష్ట్రసమితినుంచి నలుగురు, శిరోమణి అకాలిదళ్‌నుంచి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపి ఈ ఎన్నికలో పాల్గొనలేదు. ఉదయం పదిగంటలనుచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌కొనసాగితే సాయంత్రం ఆరుగంటలనుంచి ఓట్లలెక్కింపును ప్రారంభించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మెజార్టీపట్ల అభినందించారు.

**రాధాకృష్ణన్‌ప్రస్థానం ఇదీ...!**

తమిళనాడులోని తిరుప్పూరులో 1957 అక్టోబరు 20వ తేదీ జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘనుంచి తన ప్రజాజీవితం ప్రారంభించారు. 17 ఏళ్లకే ఆయన భారతీయ జన్‌సింఘ్‌లోచేరి తదనంతరం బిజెపిలోకి వచ్చారు. 1980లో పార్టీ ఆవిర్భావంనుంచి కూడా బిజెపికి సైనికుడిలా పనిచేసారు. తమిళనాడు యూనిట్‌లో అనేక కీలక పదవులు పోషించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా 2004 నుంచి 2007 వరకూ పనిచేసారు. 93రోజులపాటు 19 వేల క ఇలోమీటర్ల రథయాత్రలో తమిళనాడు ప్రాంతం మొత్తం చుట్టివచ్చారు. నదుల అనుసంధానం, ఉగ్రవాదంపై పోరాటం, సామాజిక సంస్కరణలు, డ్రగ్స్ వ్యతిరేకప్రచారంతో ఈపాదయాత్రను నిర్వహించారు. ఆ తర్వాత మరో రెండు ప్రత్యేక అంశాలపై రెండు సార్లు పాదయాత్రలునిర్వహించారు. మొదటిసారిగా 1988లో పార్లమెంటులోకి కోయంబత్తూరు స్థానంనుంచి ఎన్నికయ్యారు. తిరిగి 1999లో కూడా ఆస్థానం నిలబెట్టుకున్నారు. అనేక పర్యాయాలు పోటీచేసిన ఆయన 2014లో బిజెపి సొంతంగాపోటీచేసినా కూడా 3.9లక్షల ఓట్లతో గెలిచారు. పార్లమెంటులో ఆయన టెక్స్‌టైల్స్‌పై నియమించిన స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. పిఎస్‌యులు, ఫైనాన్స్, స్టాక్ ఎక్ఛేంజి కుంభకోణాల కమిటీకిఛైర్మన్‌గాపనిచేసారు. బిబిఎ చదివిన రాధాకృష్ణన్ పారిశ్రామిక వేత్తగా కూడా కొనసాగారు. 1985నుంచి 1988 వరకూ నూలు వడికిన ఫ్రాబ్రిక్‌ను ఆయన బంగ్లాదేశ్‌కు ఎగుమతిచేసారు. యూరోప్, ఆసియా, మధ్యప్రాచ్యదేశాలతో ఎగుమతి సంబంధాలు కూడా పెంచుకన్నారు. కోయిర్ బోర్డుకు 2016 నుంచి 2020వరకూ ఛైర్మన్‌గాపనిచేసారు. కేరళ ఇన్‌ఛార్జిగా 2022లోపనిచేసారు. జార్ఖండ్‌కు గవర్నర్‌గా 2023 ఫిబ్రవరిలో నియమితులు కాగా పార్టీ రాజకీయాలనుంచి రాజ్యాంగ పదవిలోకి మారారు. నాలుగునెలల కాలంలోనేమొత్తం 24 జిల్లాల్లోపర్యటించారు. తెలంగాణకు కూడా ఇన్‌ఛార్జిగవర్నర్‌గా పనిచేసారు. పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా కొనసాగారు. 2024 జులైనుంచి ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

>> మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 201819 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 202021లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత శిలీసీతీత్రో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 202223 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.




కఠ్మాండులో మంగళవారం ఆందోళనల్లో పాల్గొన్న ప్రజలు

# నేపాల్‌లో కల్లోలం

>> సోషల్‌మీడియా బ్యాన్‌ను ఎత్తివేసినా కూడా ఎక్కడా తగ్గలేదు. మంత్రులు, ప్రధానులు, అధ్యక్షుడి వ్యక్తిగత నివాసాలను కూడా దగ్ధంచేస్తున్న ఆందోళనకారులు మంత్రులను పరుగులు పెట్టించి ఎగిరితన్ని మరీ కొడుతున్నారు. ఆందోళనకారుల అరాచకానికి వెనుకంజవేస్తున్న మంత్రులు రమేష్ లేఖక్; రామ్‌నాథ్ అధికారి, ప్రదీప్ యాదవ్ తదితరులతోపాటు అనేక మంది ఎంపిలు కూడా రాజీనామాలు అందచేసారు. ఈక్రమంలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసిన ప్రధాని కెపిఓలి శర్మ ప్రధానికార్యాలయంలో ఉండగానే ఆందోళనకారులు దూసుకురావడంతో ఓలి రాజీనామాచేసారు. అధ్యక్షుడు రామచంద్ర ఫౌడెల్ కూడా ప్రజ్వరిల్లిన హింసకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసారు. ఆయనతోపాటు మంత్రులు, ఎంపిలు కూడా రాజీనామాలుచేసారు. అధ్యక్షుడు నివాసంతోపాటు మాజీ ప్రధాని పుష్కమాల్ దహాల్, మంత్రి పృథ్వీసుబ్బ గురుంగ్, మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ల ఆస్తులను ధ్వంసంచేసారు. ఆర్థికమంత్రి బిష్ణుప్రసాద్ పౌడెల్‌ను వీధుల్లో పరుగులు పెట్టించారు. మాజీ ప్రధాని షేర్ బహాదూర్ దేవుబా, ఆయన సతీమణి ప్రస్తుత విదేశాంగమంత్రి అర్జురాణా దేవుబాలపైనా దాడులుచేసారు. ఈక్రమంలోనే ప్రస్తుత ప్రధాని కెపిశర్మ ఓలి చికిత్స చేయించుకునే నెపంతో దుబాయికి వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. వెంటనే ఆర్మీచీఫ్ అశోక్‌రాజ్ సిగ్దెల్‌తో చర్చలుజరిపిన తర్వాత రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దీనితో నేపాల్ మొత్తం ఇపుడు ఆర్మీచేతుల్లోకి వెళ్లింది. ఆందోళనకారులను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే మార్గంగా కనిపించింది. ప్రధాని తన నివాసం నుంచి సురక్షితంగా దుబాయ్‌కు వెళ్లేందుకుగాను హిమాలయన్ ఎయిర్‌వేస్ విమానం కూడా సిద్ధంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అనేకమంది ఎంపిలు, మంత్రులు, ఇతర విఐపిలందరినీ సైనిక బ్యారక్‌లలోకి హెలికాప్టర్లలో తరలించారు. ఇప్పటివరకూ అధికారిక సమాచారంప్రకారం మొత్తం 22 మంది చనిపోగా 300మందికిపైగా గాయపడ్డారు. మాజీ ప్రధాని ఝూలానాథ్ ఖనాల్ నివాసానికి ఆందోళన కారులు నిప్పంటించడంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళన కారులు ఆమెను ఇంట్లో బంధించి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న ఆమెను సాయుధ సిబ్బంది బయటికి తెచ్చి హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. సోషల్‌మీడియా నిషేధం, అవినీతి, నెపోకిడ్‌కు వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళన రానురాను తీవ్రం అయి బంగ్లాదేశ్, శ్రీలంకలను పోలిన ఆందోళనగా మారిపోయింది. జనరేషన్‌జెడ్ ఆందోళనలు కాస్తా రాజకీయ సంక్షోభంలోకి మారిపోయింది. సునద్ గురుంగ్ ఈ ఆందోళనలకు మూలకారకుడని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుత నేపాల్ ఉద్యమంలో యువత విద్యార్థులే అత్యధికులు పాల్గొన్నారు. దీనితో ఆందోళనకు ఆగ్రహావేసాలు తోడయి మంత్రులు, ప్రధానులు, దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానులు ఇళ్లు, ఇతర వ్యక్తిగత ఆస్తులు కూడా విధ్వంసానికి గురయ్యాయి.

**తాత్కాలికప్రధాని ఎంపికకు కసరత్తు**

ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామాచేయడంతో ఇపుడు తాత్కాలిక ప్రభుత్వాధినేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఓలి దేశం వీడి వెళ్లే ప్రయత్నాల్లో ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా ఖాట్మండు మేయర్ బాలేంద్రషా అవుతారని ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రజలు ఆయన్ను బాలెన్ అని పిలుచుకుంటుంటారు. అయితే సైనిక పాలనలోకి వెళ్లనున్నట్లయితే ఇక తాత్కాలిక ప్రభుత్వం అవసరం ఉండదని, ముందు ఆందోళనలను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే కీలకమని తేల్చారు. నేపాల్‌లో పెచ్చుమీరిన హింసకారణంగా అక్కడి భారతీయ పౌరులను కేంద్ర విదేశాంగశాఖ అప్రమత్తంచేసింది. అవసరమైతే తప్ప బయటికి రావద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే భారత హైకమిషన్‌ను సంప్రదించాలని సూచించింది. ప్రస్తుతం నిరసనలు, ఆందోళనలను గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇతర నగరాల్లో కర్ఫ్యూకూడా ఉందని నేపాల్‌ప్రభుత్వం శాంతియుత మార్గాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేయడంతో భారత్‌నుంచి ఖాట్మండు వెళ్లిన విమానసర్వీసులు నిలిచిపోయాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన సర్వీసులు నిలిపివేసాయి. అక్కడి విమానాశ్రయంలో ల్యాండింగ్ సంకేతాలు రాకపోవడంతో తిరిగి లక్నోకే వచ్చేసాయి. దీనితో ప్రయాణీకులను అప్రమత్తం చేస్తూ ఆసంస్థలు మార్గదర్శకాలు కూడా జారీచేసాయి.

## ఎపిలోమరో నాలుగు రోజుల పాటు
# వర్షాలు కురిసే అవకాశం!

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకొని వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. గంటకు 3040 కి.మీ. వేగంతో బలమైన గాలులకు తోడు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమవాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైఓవరు !

**విజయవాడ,సెప్టెంబరు9ప్రభాతవార్తప్రతినిది:** విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైవోవరు అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి నుంచి పున్నమిఘాట్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఎన్‌హెచ్65 రహదారి విస్తరణ గొల్లపూడి వరకు పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు కొత్తగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే 4 కిలోమీటర్లు పొడవున పైవంతెన నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదన. దీంతో పాటు ఇబ్రహీంపట్నంలోనూ ఓ పైవంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదనలరు ఎన్‌హెచ్‌ఏ ఆమోదం పొందితే నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరతాయి. బ్రహీంపట్నం ఊరిలో 1.3 కిలోమీటర్ల మేర మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ వారు ఎన్‌హెచ్ అధికారులకు ప్రతిపాదించారు. ఊరి ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి రహదారి ప్రమాదాలకు తావు లేకుండా ఫ్లైఓవర్ నిర్మించాలనే ఆలోచన చేసారు. హైదరాబాద్ వెళ్లేవారు, దుర్గగుడి, బస్టాండ్‌తో పాటు నగరంలోకి వచ్చే వారితో ఈ మార్గంలో ట్రాఫిక్ రోజురోజుకు రద్దీగా మారుతోంది. ప్రయాణికులు రోడ్డు మీదే ఇబ్బందులు పడరతున్నారు. దీనికి పరిష్కారంగా రహదారిని పున్నమిఘాట్ వరకు విస్తరించడమే భారీ ఊరట కలిగిస్తుంది. కాగా పైవంతెన కూడా నిర్మిస్తే నగరవాసులకు పెద్దవరం కాబోతోంది. ప్రతిపాదనల ప్రకారం గొల్లపూడి పశ్చిమ బైపాస్ దగ్గర ఈ పైవంతెన నిర్మాణం మొదలై దుర్గగుడి వంతెనలో కలుస్తుంది. ముందుగా అనుకున్న విధంగా రహదారి విస్తరణ చేపడితే గొల్లపూడి నుంచి భవానీపురం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఆరు లైన్ల విస్తరణకు దాదాపు 150 ఎకరాలు అవసరం అవుతుంది. అయితే ఆయా ప్రాంతాల్లో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం ధర రూ.1030 కోట్లు ఉంది. భూసేకరణకు రూ.100ల కోట్లలో పరిహారం చెల్లించాలి. దారిపొడవునా ఉన్న దుకాణ, వ్యాపార సముదాయాలను పూర్తిగానో పాక్షికంగానో తొలగించాల్సి వచ్చేది. కోర్టుల్లో వివాదాలు వంటి అనేక సమస్యలు వచ్చే వీలుంది. ఇప్పుడు ఈ సమస్యలేవీ లేకుండా పైవంతెనతో పరిష్కారం చూపనున్నారు.

: fb.com/vaartha Digital
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 10+4 వెల: 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా

వారి ఇళ్లపై దాడులు జరిపిన నిరసనకారులు

మాజీ ప్రధాని ఝులానా ఖనాల్ సతీమణి హత్య

దుబాయికి వెళ్లేందుకు ప్రధాని ప్రయత్నం

పాలన సైనికుల చేతుల్లోకి!



# నేపాల్‌లో కల్లోలం

## దద్దరిల్లిన హిమాలయ దేశం

### అవినీతి, సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

**ఖాట్మండు, సెప్టెంబరు 9:** నేపాల్‌ను ఇపుడు సోషల్‌మీడియా బ్యాన్‌పై ఉన్న వ్యతిరేకతతోపాటు నెపోకిడ్‌రూపంలో మరో ఉద్యమం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయ సంక్షోభంలోని నేపాల్‌చేరింది. ఆందోళనల్లో నిరసనకారులు >>2



మొత్తం ఓట్లు: 781
పోలైనవి: 767
ఎన్డీయే: 452
విపక్షాలు: 300
చెల్లని ఓట్లు: 15

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

## ఎన్డీయే అభ్యర్థిదే విజయం



ఓటు వేస్తున్న ప్రధాని మోడీ

### 152 ఓట్ల ఆధిక్యత

### 19 మంది క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఇండియా కూటమి అనుమానం



ఓటు వేస్తున్న సోనియా


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రతిష్టాత్మకంగాజరిగిన ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. 68 ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్నికలనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో 452 ఓట్లు సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా ఇండియా కూటమి పార్టీల తరపున పోటీచేసిన సుప్రీం మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించాయి. దీనితో 152 ఓట్ల మెజార్టీతో సిపి రాధాకృష్ణన్ ఎన్నికయినట్లు ప్రకటించారు. మొత్తం 781 ఓట్లలో 767 ఓట్లు పోల్ అయితే 15 ఓట్లుచెల్లనివిగా ప్రకటించారు. 14 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. చెల్లుబాటయిన ఓట్లలోనే 452 ఓట్లు రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వచ్చాయి. ప్రత్యర్థి జస్టిస్ రెడ్డికి 300 >>2

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

## గతేడాదికంటే మెరుగైన ఫలితాలు

## జిఎస్టీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి

### సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ సెప్టెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 202526 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతంవృద్ధి సాధనకు కృషిచేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. మనం ఎప్పటికప్పుడు మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో వృద్ధిరేటు అధికంగా ఉండాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత వ్యూహాత్మకంగా వృద్ధి శాతం పెంచుకోవాలన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో అవకాశాలను గుర్తించాలన్నారు. దీని వలన ఆర్థిక వృద్ధి పెరుగుతుందన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 202526 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడిం చారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. జీఎస్డీపీ మరింతగా వృద్ధి చేయడానికి అవకాశాలను గుర్తించాలన్నారు. ఈ విషయంలో ప్రణాళికా విభాగం మరింత దృష్టి కేంద్రీకరించాలన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65 శాతం వృద్ధి), చేపల పెంపకంఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52 శాతం వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ >>2

# వరద పీడిత హిమాచల్‌కు 1500 కోట్ల తక్షణసాయం

## ప్రధాని మోడీ ఏరియల్ సర్వే



మంగళవారం హెలికాప్టర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో వరద వివరాలు వెల్లడిస్తున్న సేవీ అధికారి

**సిమ్లా, సెప్టెంబరు 9:** భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్‌ప్రదేశ్‌కు తక్షణ సాయం కిందప్రధానిమోడీ రూ.1500 కోట్లుప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల వంతున పరిహారం ప్రకటించారు. ఏరియల్‌సర్వే అనంతరం ప్రధానిమోడీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్‌శుక్లా తదితరులతో సమీక్ష నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసారు. వరద బాధితులు కొందరినిపరామర్శించారు. ప్రస్తుత విపత్కరపరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటి ఉంటామని వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నం అయిన ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ రాష్ట్ర యంత్రాంగం సేవలను >>2



# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైఎస్సార్సీ హయాంలో అన్నదాతలు కన్నీరు పెట్టారు

### మంత్రి అచ్చెన్నాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 09(ప్రభాత వార్త బ్యూరో):** వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, >>2

## పిఎస్ఆర్, కాంతి రాణాల సస్పెన్షన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు పై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశార. ముంబైకి చెందిన నటి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సదరు ఐపీఎస్ అధికారి అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గతంలో నిర్ధారణ అయింది. పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే..ఈకేసును ఆయనప్రభావితం చేసే అవకాశాలున్నాయని >>2

## నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మీడియాతో మాట్లాడు తూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడునెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడునెలలు ముందుగా >>2

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

## నేటి మహాసభకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు

### వైఎస్సార్సీ అసత్య ప్రచారాలకు తగిన సమాధానం ఇస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలపడం లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ (బుధవారం) అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ ఏర్పాట్లు అతి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ మహాసభ విజయవంతం కావడంలో ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ పరిశీలనలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా బీజేపీ ప్రధాన నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా, జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు విస్తృతంగా తెలియజేయడం కోసం ఈ సభ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకూ వర్తింపు, ఆరోగ్య భీమా పథకం కింద రెండున్నర లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా ప్రీమియం చెల్లింపులు చేసింది. ఇక అభివృద్ధి రంగంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా ముందుకెళ్తోందని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చురుకుగా కొనసాగుతుండగా, అమరావతి రాజధాని నిర్మాణంకు వేగం పెరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో రాష్ట్రానికి రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, దీని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి మోడల్పై వైసీపీ అవాస్తవాలు వ్యాప్తి >>2



సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పయ్యావుల

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

## వణికిపోతున్న గ్రామాలు

### గుంటూరు, ప్రకాశం, తూ.గో., ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో అధికం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జనం జ్వరంతో వణుకుతున్నారు,.తరుణ వ్యాధులైన డెంగీ, మలేరియాతో పాటు చికూన్ గున్యా.టైపాయిడ్ లక్షణాలతో కూడిన విషజ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయి. ఈ విషజ్వరాలు శోకిన వారిలో రాత్రి సమయాల్లో అత్యధిక టెంబరేచర్, జలుబు, తలనొప్పితో ఇబ్బందివడుతున్నారు. క్రమంగా అరికాళ్ళలో, మోకాళ్ళల్లో నొప్పులు వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. శ్వాస సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు. ప్రకాశం, తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో విషజ్వరాలు అధికంగా ఉన్నాయి. దాదాపు ప్రతి జిల్లాల్లో ఆస్పత్రుల్లో రోగులు కిటకిటలాడుతున్నాయి. రోగులు ప్రభుత్వ, ప్రైవేటటు ఆస్పత్రులకు క్యూలు కడుతున్నారు. ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు సాధారణమే అయినప్పటికీ ఈసారి కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాల కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. విజయవాడ నగరంలోని పటమట, కృష్ణలంక, హౌసింగ్‌బోర్డ్‌కాలనీ, మాచవరం, గుణదల, సింగ్‌నగర్, జక్కంపూడి కాలనీల్లో వైరల్ జ్వరాలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. మారిన వాతావరణ పరిస్థితులు, ప్రధానంగా ఓపెన్ డ్రైనేజీలు అధికంగా ఉండడం, దోమల వ్యాప్తి పెరగడంతో విషజ్వరాలను అదుపు చేయడం కష్టంగా మారుతోంది. విజయవాడ నగరంలో వెయ్యికి పైగా ప్రాంతాలను ప్రమాదకరమైనవిగా గతంలోనే గుర్తించారు. చాలా కాలనీల్లో చెత్తను వీధుల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఇవే దోమలకు ఆవాస కేంద్రాలుగా >>2




రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకీ, రాజకీయులకీ వదిలివేయడం ప్రమాదకరం.

-చార్లెస్ డీగాల్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పద్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవై ఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్పైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధి స్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

## ప్రజావాక్కు



### ఓట్లు మాయం

**మనదేశంలో** ఘరానా మోసగాళ్లకుఅధికారపార్టీ అండదండలు, ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఆ ధైర్యంతోనే వాళ్లు బ్యాంకులకు కోట్ల రూపాయలకు టోపీపెట్టి విదేశాల్లో హాయిగా కాలంగడుపుతున్నారు. ఇక అధికార పార్టీలో ఉంటే చాలు వారు ఎన్ని తప్పులు చేసినా అవి బయటపడకుండా చూస్తారు. చట్టం శిక్షించకుండా కాపాడతారు. అలాగే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిఓట్ల మయంతో ప్రజాతీర్పుని తారుమారు చేస్తున్న వారినీ కాపాడతారు. వారి బండారం బయటపెట్టాలని రాహుల్‌గాంధీ, విపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరులా అవుతాయి.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### పరోక్ష పన్నుల నుండి కాస్త ఉపశమనం

**జీఎస్టీ** కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానంలో సరళీకరణ,పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకుఉపశమనం కలుగజేసింది. కొద్దిరోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి, ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు. అది ఏస్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతానికి తగ్గడం సామాన్యులకు ఊరట. కొన్ని ప్రాణరక్షక మందులు, ఆహార పదార్థాలు,ఆరోగ్య బీమాపాలసీలపై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం. ఒకే దేశం ఒకే పన్ను స్ఫూర్తికి దగ్గరగా ఉండే విషయం. ఈ మార్పుల వల్ల రాగల లాభం,అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి. అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మానవ వనరుల వినియోగం అవసరం

**గత** ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులిమీద పుట్రాలాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి.ప్రజాస్వామిక రాజకీయాలు చేస్తున్న నేపాల్ ప్రస్తుతం నిలకడ లేమితో బాధపడుతుంది.

- భారత అవినాష్, జనగామ

### ఎన్నికల వాయిదా?

**తెలంగాణ** ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించడానికి హైకోర్టు వద్ద మరింత సమయం కోరిన వార్త ప్రస్తుత పరిస్థితుల్లో చర్చనీయాంశమైంది.స్థానికసంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదిలాంటివి.గ్రామాలు, మండలాలు, మునిసిపాలిటీ స్థాయిలో ప్రజలకు ప్రాతినిధ్యం లభించడం, స్థానిక సమస్యలు పరిష్కారం కావడం,అభివృద్ధి పథకాలుఅమలవడం ఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే సాధ్యమవుతాయి. ఎన్నికలు సమయానికి జరగకపోవడం వలన పలు సమస్యలు తలెత్తుతాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో బాధ్యతారాహిత్యంపెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకావు. ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించవు.ప్రభుత్వం ఓటరు జాబితాల సవరణలు, రిజర్వేషన్ ప్రక్రియలు, సాంకేతిక అంశాలు కారణంగా సమయం కావాలని వాదిస్తోంది.పదే పదే ఎన్నికలు వాయిదా పడితే ప్రజాస్వామ్యంపై నమ్మకం తగ్గిపోవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### సైనికుల సంక్షేమం పట్టని హోంశాఖ

**దేశ రక్షణలో** భాగంగా సేవలందించి పదవీ విరమణ పొందిన త్రివిధ దళాల మాజీ సైనికుల సంక్షేమం రాష్ట్రాలలో హోంశాఖ పరిధిలోకి వస్తుంది. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో 21 నెలలు గడుస్తున్నా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రే హోం మంత్రిగా బాధ్యతలు చూస్తున్నా ఏ ఒక్కరోజు కూడా బాధ్యతగా హోంమంత్రి హోదాలో రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటేముందే జాతీయ జెండా చేతపట్టుకొని సెక్రటేరియట్‌ముందు ర్యాలీతీసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మాజీ సైనికుల సంక్షేమంపట్ల చిత్తశుద్ధి లేదనేది వాస్తవం.

- బందెల సురేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా

### మనలో మంచి చెడులు ఫిల్టరవ్వాలి

**భగవంతుడు** మనసుకు, ఆలోచనకు ఒక రూపం ఇవ్వలేదు. విస్తృతి కూడా చెప్పలేదు.అవి ఎంతేసి ఉంటాయో ఎవరికీ తెలియక,పరిధిని మించి ఉపయోగిస్తూఉంటారు. అయినా మనం, మనసు ముక్కలై పోయింది, తల పగిలి పోతోంది అంటూ ఆర్భాటాలు చేస్తూ ఉంటాం.అవసరాన్ని మించి ఏపని చేసినా భారమే. అందుకే, మనం, మన కుటుంబం అంటూ ఒక పరిధి ఏర్పరచుకొని, అంతవరకే ఆలోచిస్తే ఉభయత్రా మంచిది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంఘటితమైతేనే పరస్పర ప్రయోజనం

ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది.



రావులపాటి సీతారాం రావు

అమెరికా సార్వభౌమాధికారాన్ని నిలుపుకోటానికి ట్రంప్ వేసిన సుంకాల హెచ్చింపు పథకం పారలేదు. దాదాపు 30 దేశాల మీద టారిఫ్ అస్త్రాన్ని ఉపయోగించి, ఆర్థికంగా ఆ దేశాల పునాదులు కదిలించి ఏకఛత్రాధిపత్యం అటు అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ, ఇటు ఆర్థిక వ్యవస్థల మీదనూ, సాధించుకోవాలని రెండవసారి అమెరికా అధ్యక్షుడుగా గద్దెనెక్కిన డొనాల్డ్ ట్రంప్ పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. ట్రంప్ రాజకీయంగా వాతావరణాన్ని చెల్లాచెదురు చేసి, రష్యా, చైనా లాంటి దేశాలను కూడా పావులుగా వాడాలనుకున్నారు. అమెరికాలోని రాజకీయ నాయకులకు తమ దేశాన్ని 'సూపర్‌పవర్'గా భావించే అహంభావం కొన్నిసార్లు కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోతున్న సందర్భంలో భారత్ చారిత్రికంగా తన వంతు పాత్రను పోషించక తప్పలేదు. ఆ సందర్భంలో అప్పటి అమెరికన్ అధ్యక్షుడు భారత్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేసి అహంభావంతో ప్రవర్తించటం వల్ల ప్రపంచ దేశాల మధ్య పలచనైయ్యారు. ఇందిరా గాంధీసునిశిత రాజకీయ పరిపక్వతకు చాలా దేశాలు జేజేలు పలకక తప్పలేదు. బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలోంచి వచ్చిన ఇందిరాగాంధీ మానవీయ కోణంలో సహాయసహకారాలు బంగ్లాదేశ్‌కు అందించి, యుద్ధంలో పరిపూర్ణ విజయాన్ని సాధించినా, విలువలకే కట్టుబడి పాకిస్థాన్ ఓటమిని కించపర్చలేదు. దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడాల్సిన అమెరికా దేశం, అటు వియత్నాంలోనూ, ఇటు అరబ్బు దేశాలపైనా నియంతృత్వ ధోరణిని ప్రదర్శించటం చరిత్రలో నమోదు అయింది. బిన్‌లాడెన్, ఆల్‌ఖయిదా సృష్టికర్తగా మారిన అమెరికా భస్మాసురహస్తం కథలో మాదిరి, తానే ఎదురుదెబ్బలు తినాల్సిన పరిస్థితిని కేవలం ఆధిపత్య అహంకారంతో కొని తెచ్చుకుంది. అమెరికాలోని ప్రజలు నిజానికి నికార్సయిన ప్రజాస్వామ్యవాదులు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి విలువనిచ్చే పౌరులు తరతమ భేదం లేకుండా అన్ని దేశాల వారిని అక్కున చేర్చుకొనే సంస్కారవంతులు! కానీ అధ్యక్ష పదవిని చేపట్టిన కొందరు రాజకీయ నాయకులు ఆ దేశం అసలు సిసలైన విలువలకు తిలోదకాలు ఇచ్చి రాజకీయం చేయడానికి పూనుకోవటం వల్ల, ప్రస్తుత పరిస్థితి అమెరికాకు ఏర్పడింది. డొనాల్డ్ ట్రంప్ నిజాయితీగా ఉక్రెయిన్ పరిస్థితిని చాకచక్యంగా చక్కదిద్దవచ్చు. కానీ చమురు రాజకీయాలను తెరమీదికి తెచ్చి ఉక్రెయిన్‌నూ, జెలెన్స్కిని కార్నర్ చేయడంతో రష్యా తెలివిగా పరిస్థితులను తమకు అనుకూలంగా త్రిప్పుకుంది. ఇజ్రాయిల్ విషయంలోనూ, ఎవరికీ అర్థంకాని, రాజకీయాన్ని ట్రంప్ ప్రదర్శించబోయి ఆ సందర్భంగానూ దెబ్బతిని ప్రాధాన్యతను కోల్పోయారు. బిజినెస్‌మాన్, రాజకీయ విజ్ఞతను ప్రదర్శించటం సాధ్యం కాదని ట్రంప్ నిరూపించుకున్నారు. నిలకడలేని మాటలతో పహల్గాం సంఘటనలోనూ మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు నటిస్తూ పాకిస్థాన్‌కు సహకారం అందించే విషయంలోనూ తప్పుల మీద



తప్పులు చేశారు. భారత్‌ను దూరం చేసుకున్నారు. తాను అనుకున్నది కాకపోవటంతో భారత్ ప్రధాని మోడీ తాను చెప్పినట్లు వింటారనే అపోహ తొలిగిపోవటంతో ఇరుకున పడి పరువు దక్కించుకోవటానికి అమెరికాలోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే నెపంతో, సుంకాల పథకాన్ని తెరమీదకి తెచ్చారు. అంతటితో అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. తమను తాము ఆర్థికంగా, రాజకీయంగా కాపాడుకోవటం కోసం, రష్యా, చైనా, భారత్‌లు ఏకమయ్యే పరిస్థితిని ట్రంపే సృష్టించారని, ఒక విధంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎస్.ఇ.ఓ (షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) సమ్మిట్ నేపథ్యంలో రష్యా, చైనా, ఇండియా మధ్య అనేక కారణాల వల్ల (ముఖ్యంగా ట్రంప్ అనాలోచితంగా విధిస్తున్న హెచ్చు టారిఫ్‌ల వల్ల) స్నేహబంధం దృఢంగా ఏర్పడుతున్నదన్న సంకేతాలు బలంగా వినపిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని కీలక వ్యాఖ్యాలు ఆ సదస్సు తర్వాత చేయడం గమనార్హం. భారీ సుంకాల విధింపు లాంటి చర్యలు,భారత్ చైనాలపై చేపట్టడం సరియైనది కాదని కచ్చితంగా చెప్పారు. ఆసియాలోని రెండు అతి పెద్ద శక్తులను అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా అమెరికా ఉపయోగించడానికి పూనుకోవటం గర్హనీయమని భావించారు. 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తివంతమైన ఆర్థికవ్యవస్థలు. ఆయా దేశాలకు రాజకీయ వ్యవస్థలూ, చట్టాలూ ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా ఆ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోటానికి ఆ దేశాల నాయకులు ప్రయత్నిస్తారు. అని రష్యా అధినేత పుతిన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాల్సిన విషయం. ఆసక్తికరమైన మరో విషయం ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. ఎస్.సి.ఓ సదస్సు సందర్భంగా పుతిన్ మోడీ రాక కోసం దాదాపు పదినిముషాలు ఆగి, అటు తర్వాత తన కారులో మోడీని సదస్సు జరిగే స్థలానికి తీసుకొని వచ్చారు. నలభైఅయిదు నిముషాలు ఇద్దరూ మాట్లాడుకున్నారని రాజకీయంగా గుసగుసలు వినపడటంతోపాటు ఏం మాట్లాడుకొని ఉండవచ్చు అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ సంభాషణల్లో ట్రంప్ ప్రస్తావన వచ్చిందని పుతిన్ వెల్లడించారు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చలను గురించి మోడీకి తెలియపర్చానన్నారు. ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా ట్రంప్ పన్నులు విధించే విషయంలో కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధిం చే హక్కు ఉందని ట్రంప్ వాదిస్తున్నారు. ఈ విషయంలో కోర్టులలో తేలాల్సి ఉంది. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడ ను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది. •

# ప్రగతికి బాటలు వేస్తున్న 'సూపర్ సిక్స్'



వాసంశెట్టి సుభాష్

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు వినగానే ప్రజల్లో ఒక నమ్మకం, భరోసా కలుగుతుంది. సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి ఆయనిది. గత అయిదేళ్ల వైసీపీ ఆర్థిక విధ్వంసంతో కుదేలైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన పరిపాలనదక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ ప్రజలకు మేలు చేసేలా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ సాధించారు. దీపం పథకం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు పొగడకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ఏదో ఒక పేద కుటుంబాన్ని ఎంచుకోవడం, ప్రజల నడుమే తిరగడం, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజల్లో మరో ఇరవై ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలనే కోరిక పెరిగిపోయింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నది. అనంతపురం వేదికగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది. ఈ సభద్వారా కూటమి ప్రభుత్వం తమ 15నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనుంది. సాధారణంగా ఎన్నికల ముందు పార్టీలు తమ హామీల గురించి చెప్తాయి. కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పడం అరుదు. అలాంటి అరుదైన అవకాశం ఈ సభ ద్వారా ప్రజలకు దక్కనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంది.




అప్పుల భారం, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాల అమలులో కొన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న పరిపాలన అనుభవంతో వాటిని అధిగమించగలిగారు. ఆయన మొక్కవోని పట్టుదల అంకిత భావం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తత్వంవల్లే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయనే చెప్పాలి. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీసుకు వెళ్లగలిగారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై నమ్మకం పెరిగింది. వైసీపీ పాలనలో అయిదేళ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాలకు వెచ్చించామని గొప్పలు చెప్పుకోవడం మినహా ఆచరణలో శూన్యం. అందుకే ప్రజలు కీలెరిగి వాతపెట్టినట్టుగా 11 సీట్లతో ప్రతిపక్షహోదా కూడా లేకుండా చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసి చూపింది. కేవలం 15నెలల్లో ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి రూ.లక్ష కోట్లకుపైగా వ్యయం చేసిందంటే రాష్ట్ర ప్రగతిపట్ల కూటమి సర్కార్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సుపరిపాలన పెట్టుబడులకు భరోసా అనే నినాదం ఎన్నో సత్ఫలితాలను సాధించింది.మళ్లీ నవ్యాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అది చంద్రబాబు నాయుడువల్లే సాధ్యమైంది. అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్ధరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుంది. సాధారణంగా కూటమి ప్రభుత్వంలోని పార్టీల మధ్య సమన్వయం లోపించవచ్చని చాలామంది భావిస్తారు. కానీ ఈ అనంతపురం సభద్వారా తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏక త్రాటిపై ఉన్నాయని దాటి చెప్పబోతున్నారు. రాష్ట్రాభివృద్ధిపట్ల తన చిత్తశుద్ధి, నిబద్ధతను దాటుకోవడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి రాష్ట్రప్రజల ప్రశంసలకు ఈ బహిరంగ సభ వేదిక కానుంది. కలిసి వచ్చాం, కలిసి గెలిదాం.. కలిసి పని చేస్తాం. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనేరీతిలో ఓ బలమైన సంకేతానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ వేదిక సూచికగా నిలవనుంది. •

(కార్మికశాఖ మంత్రి)

# ధైర్యంగా సాగుతూ ..బతికి సాధిద్దాం

రుద్రరాజు శ్రీనివాసరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు.చిన్నచిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితులలో అధికమవుతున్నారు.ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి.ఈసృష్టిలోవిచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు.మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడటం లేదు. ఓ కష్టం,ఓ నష్టం, ఓ ఆవేదన,ఓ ఆవేశం, ఆక్రోశంఅనిశ్చితి, అభద్రత ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవనయానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్నిఎలా తీసుకోవాలనిపిస్తుంది.చావడానికి ఎంత ధైర్యం కాదు, ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడై పోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు ఆప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి.వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరువ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం




వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆవ్యవస్థ కనుమరుగయ్యింది.బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండే యువత వాటిమాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్ష లలో ఫెయిల్ అయ్యాం అని,మంచి మార్కులు రాలేదని మంచి ర్యాంక్ రాలేదని,తల్లితండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేక పోయాం అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లితండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు.ఈస్థితికి ఖచ్చితంగాతల్లితండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యా విధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు. ర్యాంకులే పరమావిధిగా కొనసాగుతున్న విద్యా వ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు.తల్లితండ్రు లు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమి పాలైన తట్టుకోలేని మితి మీరిన అభిమాన గుణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి ఋణగ్రస్తతకు గురైనపుడు,అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘతానికి పాల్పడుతున్నారు. మన దేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనకబడి రైతాంగం ఆత్మహత్యలు ఏటేటా ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకుపోతున్న చేదు వాస్తవాన్ని మనం కళ్లారా చూస్తున్నాం. ప్రపంచం అంతటా రోజుకు 3వేలమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.అంటే ప్రతి 40సెకండ్లకు ఒకరిప్రాణాలుపోతున్నాయన్న మాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువమంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మ హత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా లక్షా 35 వేలమంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లునేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. •

# నిషేధం ఎత్తివేసినా ఆగని నిరసనలు

## నేపాల్ మొత్తం ఉద్రిక్తం.. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు.. నిషేధాజ్ఞలు లెక్కచేయని ఆందోళనకారులు




**కత్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్‌లో ఆందోళనలు సద్దుమణగలేదు. ప్రధాని పదవికి కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ కత్మాండు సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. నేపాల్‌లో వరుసగా రెండో రోజూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినప్పటికీ యువత మంగళవారం నిరసనలు చేపట్టారు. నేపాల్‌రాజధాని కత్మాండులోని కాలంకి, బనేశ్వర్, లలిత్‌పూర్ జిల్లాలోని చపాగౌన్‌టెచోల్‌లో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరసనల తర్వాత కత్మాండులో నిరవధిక కర్ఫ్యూవిధించారు. ప్రజలు గుమిగూడకుండా నిషేధం విధించారు. నిషేధాజ్ఞలు బేఖాతరు చేస్తూ యువత ముఖ్యంగా విద్యార్థులు మళ్లీ భద్రతా దళాలతో ఘర్షణకు దిగుతున్నారు. విద్యార్థులను చంపవద్దంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి పరులైన నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కాలంకి ప్రాంతంలో టైర్లు తగలబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానిని దొంగగాపేర్కొంటూ కెపి శర్మ దేశాన్ని వదిలి పోవాలని డిమాండ్ చేస్తున్నారు. లలిత్‌పూర్‌లో నేపాల్ కమ్యూనికేషన్ల మంత్రి పృథ్వి సుబ్బా గురుంగ్ నివాసంపై రాళ్ల దాడిచేశారు. నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధానికి గురుంగే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై దాడి జరిగింది.

**మాజీ ప్రధానుల ఇళ్లు ధ్వంసం**

లలిత్‌పూర్‌లో ఉన్న మాజీ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహాల్ ప్రచండనివాసాన్ని సైతం నిరసనకారులు ధ్వంసంచేశారు. కత్మాండులోని బుదానిల్‌కాంత ప్రాంతంలో ఉన్న మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా నివాసం ఎదుట విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగుతున్న వేళ నేపాల్ వ్యవసాయశాఖమంత్రి రామ్‌నాథ్ అధికారి తనపదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారులపట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనతెలిపారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. భద్రతా బలగాలతో యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ, భక్తాపూర్, లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. కాఠ్‌మాండూలో సైన్యం పహారా కాస్తోంది. అయినప్పటికీ నిరసనకారులు ఏమాత్రం తగ్గడంలేదు.

సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంపై నేపాల్‌లో సోమవారం యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేపాలీ యువత కఠ్‌మాండులో నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పార్లమెంటు ఆవరణలోకి చొచ్చుకెళ్లడంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా 300 మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు, ఆందోళనల్లో పలువురు మరణించడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సామాజిక మాధ్యమాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆందోళనల్లో మరణించిన వారికి పరిహారం చెల్లిస్తామని నేపాల్ ప్రధాని కెపి శర్మ వెల్లడించారు. గాయపడిన వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

### ఆర్థికమంత్రిని వెంటాడి కొట్టిన ఆందోళనకారులు

**కత్మాండు, సెప్టెంబరు 9:** నేపాల్‌లో అవినీతిపై కదం తొక్కిన నేపాల్ యువత. మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. రాజధాని కత్మాండు, ఇతర ప్రధాన నగరాల్లోని మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెడుతున్నారు. తాజాగా ఆ దేశ ఆర్థిక మంత్రి, డిప్యూటీ ప్రధాని బిష్ణు ప్రసాద్ పౌడేల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు. కాలితో తన్ని, వీధుల్లో పరిగెత్తించి మరీ కొట్టారు. ప్రాణ భయంతో పారిపోయేందుకు ప్రయత్నించిన అతడిని వెంబడించి మరీ చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు భక్తపూర్‌లోని ప్రధాని కెపి శర్మ ఓలి ప్రైవేట్ నివాసంపై దాడి చేసిన నిరసనకారులు దానికి నిప్పు పెట్టారు. అనంతరం డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. యువత ఆందోళనలతో రాకీయ సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగడంతో నేపాలీ ప్రధాని ఈ మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో సైన్యం సూచన మేరకు ఆయన ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. ఆయన దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.




## నేపాల్‌కు విమానసర్వీసులు నిలిపివేత

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** నేపాల్‌రాజధాని ఖాట్మండూలో చెలరేగిన తీవ్ర అల్లర్ల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా అక్కడి త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. దీంతో ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఖాట్మండూకు తమ సర్వీసులన్నింటినీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పలు ఇతర అంతర్జాతీయ విమానాలను ఉత్తరప్రదేశ్‌లోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఈ పరిణామాలపై ఇండిగో ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఖాట్మండూ విమానాశ్రయం మూసివేత కారణంగా, మా విమాన సర్వీసులను రద్దు చేశాం. ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమ వెబ్‌సైట్ ద్వారా ప్రత్యామ్నాయ విమానాన్ని ఎంచుకోవచ్చని లేదా డబ్బులు వాపసు (రీఫండ్) పొందవచ్చని సూచించింది. తాము స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరిస్తామని స్పష్టం చేసింది. తాజా సమాచారం కోసం తమ అధికారిక ప్రకటనలను గమనించాలని ప్రయాణికులను కోరింది. విమానాశ్రయం మూసివేతతో ఖాట్మండూవెళ్లాల్సిన అనేక విమానాలు లక్నోలో ల్యాండ్ అయ్యాయి. దుబాయ్ నుంచి బయల్దేరిన ఫ్లై దుబాయ్ (539) విమానం మధ్యాహ్నం 3:25 గంటలకు లక్నోలోదిగింది. అదే విధంగా, బ్యాంకాక్ నుంచి వచ్చిన థాయ్ లయన్ ఎయిర్ (220) విమానం మధ్యాహ్నం 3:05 గంటలకు లక్నో చేరుకుంది. ఢిల్లీనుంచి బయల్దేరిన ఇండిగో విమానం (6ఐ1153) కూడా మధ్యాహ్నం 2:40 గంటలకు లక్నోలోనే ల్యాండ్ అయింది. ముంబై నుంచి ఖాట్మండూ వెళ్లాల్సిన మరో ఇండిగో విమానాన్ని (6ఐ1157) మొదట లక్నోకు, ఆ తర్వాత ఢిల్లీకిమళ్లించారు. నేపాల్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చే వరకు విమాన రాకపోకలపై అనిశ్చితి కొనసాగనుంది. విమానయాన సంస్థలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి.

## నేపాల్‌లోని భారతీయులకు విదేశాంగశాఖ అలర్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** పొరుగు దేశమైన నేపాల్‌లో హింసాత్మక ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. నిరసనకారులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, వందలాదిమంది గాయపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. నేపాల్‌లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగాఉండాలని, స్థానికఅధికార యంత్రాంగం జారీ చేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఈరోజు హెచ్చరించింది. నిన్నటినుంచి నేపాల్‌లో జరుగు తున్న ఘటనలు మమ్మల్ని తీవ్రంగా కలచివేశాయి. ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా మని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నేపాల్‌రాజధాని ఖాట్మండుతో పాటు పలు ప్రధాననగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఈనేపథ్యంలో భారతీయులు ఎలాంటి సమూహాల్లో పాల్గొనవద్దని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని విదేశాంగశాఖ సూచించింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేసిన మరుసటి రోజే నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారడంతో అధికారులు ఖాట్మండు రింగ్ రోడ్ పరిధిలో నిరవధిక కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

కర్ఫ్యూ సమయంలో నిరసనలు, సమా వేశాలు, సభలపై పూర్తి నిషేధం విధించినట్లు ఖాట్మండు జిల్లా అధికారి ఛబిలాల్ రిజాల్ వెల్లడించారు. ప్రభుత్వం అవినీతిని అరికట్ట డంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ డంలో విఫలమైందంటూ "జెన్ జడ్" యువత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తోంది. దీనికి తోడు ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం నిషేధం విధించడం వారి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసింది.



## భారత సంతతి ప్రజలపై ఆసీస్ సెనేటర్ ఫైర్

### తక్షణమే క్షమాపణలు చెప్పాలని ప్రధాని సీరియస్

**కాన్‌బెర్రా, సెప్టెంబరు 9:** ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలను కించపరిచేలావ్యాఖ్యలు చేసిన సెనెటర్‌పై ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ తీవ్రంగా స్పందించారు. సదరు సెనెటర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, భారత సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాలో పెరుగుతున్న జీవన వ్యయానికి, ఇతర సమస్యలకు భారత వలసదారులే కారణమంటూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ ఆరోపించారు. అధికార లేబర్ పార్టీ కేవలం ఓట్ల కోసమే భారతీయులను పెద్ద సంఖ్యలో దేశంలోకి రప్పిస్తోందని ఆమె విమర్శించారు. లేబర్ పార్టీకి వచ్చిన ఓట్లను, ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్యను పోల్చి చూస్తే విషయం అర్థమవుతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియాలోని భారత సంతతి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జసింటా ప్రిన్స్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. మరోవైపు, ఆమె సొంత పార్టీ అయిన లిబరల్ పార్టీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించడం గమనార్హం. ఈ వివాదంపై ప్రధాని ఆంథోనీఆల్బనీస్ స్పందిస్తూ, సెనెటర్ చేసిన వ్యాఖ్యలు భారత సమాజాన్ని తీవ్రంగా బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలి. ఆమె సొంత పార్టీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిశితంగా పరిశీలిస్తూ, ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## దేశ పౌరులపై చైనా సాఫ్ట్‌వేర్‌తో పాక్ సైబర్ నిఘా

**ఇస్లామాబాద్,సెప్టెంబరు 9:** కోట్లాది మంది దేశ ప్రజలపై పాకిస్థాన్ నిఘాపెట్టింది. ఫోన్ ట్యాపింగ్ సిస్టమ్‌ద్వారా ఆ స్పైయింగ్ జరుగుతోంది. చైనా నిర్మించిన ఇంటర్నెట్ ఫైర్‌వాల్ ద్వారా పాకిస్తాన్‌లో సోషల్ మీడియాను సెన్సార్ చేస్తున్నారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది. మంగళవారం దీనికి సంబంధించిన రిపోర్టును రిలీజ్ చేశారు. చైనీస్, పాశ్చాత్య టెక్నాలజీ ద్వారానిర్మించిన మానిటరింగ్ నెట్వర్క్‌తో ప్రజలపై నిఘా పెడుతున్నట్లు ఆమ్నెస్టీ పేర్కొన్నది.

పాకిస్థాన్‌లో పొలిటికల్, మీడియా స్వేచ్ఛపై ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి.

లాఫుల్ ఇంటర్‌సెప్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎల్‌ఐఎంఎస్) ద్వారా సుమారు 40 లక్షల మొబైల్ ఫోన్లను ట్యాపింగ్ చేసే సామర్థం పాకిస్థాన్ నిఘా ఏజెన్సీలకు ఉన్నట్లు తెలుస్తోంది. రెండురకాల మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయని, కాల్ ట్యాపింగ్.. టెక్ట్సలను ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తెలుసుకోవచ్చు అని, దేశవ్యాప్తంగా వెబ్‌సైట్లు, సోషల్ మీడియాను బ్లాక్ చేసే విధంగా టెక్నాలజీ కూడా ఉందని ఆమ్నెస్టీ చెప్పింది.

## నేపాల్ ఆందోళనకు కేంద్రబిందువు 'హమీనేపాల్'




**కత్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకంగా నేపాల్ ప్రభుత్వాన్ని కూలదోసింది. పోలీసుల చర్యల వల్ల ఇప్పటివరకు కనీసం 20 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. పరిస్థితి తీవ్రతరమవడంతో పలువురు మంత్రులు కూడా రాజీనామా చేశారు. ఆందోళనకారుల డిమాండ్లకు కెపి శర్మ ఓలి తలొగ్గి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ నిషేధంపై వెనక్కి తగ్గి, అత్యవసర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొంది. అయితే ఈ స్థాయిలో ఉద్యమం తలెత్తడానికి కారణం ఓ వ్యక్తి. అతడే 36 ఏళ్ల సుదన్ గురుంగ్. హామి నేపాల్ అనే ఎన్‌జీవో సంస్థకు అధ్యక్షుడు. 2015లో భారీ భూకంపం తర్వాత ఈ సంస్థను ఆయన స్థాపించారు. ఆ విపత్తులో తన బిడ్డను కోల్పోవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అప్పటివరకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సుదన్, తర్వాత పౌర సేవా కార్యక్రమాల్లోకి అడుగుపెట్టారు. భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టిన ఆయన, తరువాత బిపి కొయిరాల హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో పారదర్శకత కోరుతూ 'ఘోప క్యాంప్' పేరుతో ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సారి సామాజిక మాధ్యమాల నిషేధంపై యువతలో ఉధృతమైన ఆగ్రహాన్ని ఆయన ఒక దారిలోకి నడిపించారు. తాజాగా నేపాల్‌లో జరిగిన నిరసనల్లో ఎక్కువగా పాల్గొన్న వారు పాఠశాల, కాలేజీ విద్యార్థులే. వెంటనే సోషల్ మీడియా బ్యాన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి వేడెక్కడం వల్ల కొందరు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోకే దూసుకెళ్లారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు జలఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. చివరికి కాల్పులు జరిపే స్థితి ఏర్పడింది. ఈ ఆందోళనలు పోఖరా, బుట్వాల్, భైరహ్వా, భరత్‌పూర్, ఇటాహరి, దమక్ వంటి ప్రాంతాలకు విస్తరించాయి. ఫలితంగా అనేక చోట్ల కర్ఫ్యూ అమలు చేయాల్సి వచ్చింది.

ఈ ఆందోళనతోపాటు మరో కొత్త తరహా ఉద్యమం కూడా ఊపందుకుంది. రాజకీయ నాయకుల పిల్లలు, ధనవంతుల వారసులు అవినీతి సొమ్ముతో సుఖాలు అనుభవిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టారు. నెపో కిడ్ మూవ్‌మెంట్‌గా పిలుస్తున్నారు. ఇక ప్రధాని పదవికి కెపి శర్మ ఓలీ రాజీనామాతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకి ముందు నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ప్రధాని కెపి శర్మ ఓలీ మాట్లాడి సమగ్ర చర్చలుజరిపారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని అడిగినట్లు తెలిపాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకు వస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

## సరిహద్దుల్లో భారత్ మరింత అప్రమత్తం

**కత్మాండు, సెప్టెంబరు 9:** హిమాలయ దేశం నేపాల్‌లో ఉద్రిక్తతలు హింసాత్మకంగా మారాయి. ప్రధాని, డిప్యూటీప్రధాని, ఇతర విపక్ష నేతల ఇళ్లకు ఆందోళన కారులు నిప్పుపెట్టడంతో పరిస్థితి మరింత తీవ్రస్థాయికి చేరింది. ఆందోళనకారులు సుప్రీంకోర్టుకుసైతం నిప్పంటించారు. దీనితో దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఐదురాష్ట్రాల సరిహద్దులవద్ద భారీగా దళాలను మొహరించింది. బీహార్, ఉత్తరాఖండ్, కోల్‌కత్తా, ఉత్తరప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు నేపాల్‌సరిహద్దును పంచుకుంటున్నాయి. భారత్‌నేపాల్ సరిహద్దు వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది.



స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

## శిక్ష సరిగ్గా అనుభవించలేదు.. మళ్లీ జైలుకెళ్లండి

### థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు!



**బ్యాంకాక్, సెప్టెంబరు 9:** థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు ఆ దేశ సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. గతంలో ఓ కేసులో విధించిన శిక్షను సరిగ్గా అనుభవించలేదనే కారణంతో మరో సారి ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజకీయ ప్రేరేపిత ఆరోపణలపై ఆయనకు జైలు శిక్ష విధించడంతో థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత 2023లో థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఆయన స్వదేశానికి తిరిగొచ్చిన తర్వాత గతంలో నమోదైన కేసులో భాగంగా ఆయనకు సుప్రీంకోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిక్షను యేడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకున్నారు. జైలు శిక్షను తగ్గించినప్పటికీ వైద్య కారణాలతో థక్సిన్ ఒక్కరోజు కూడా జైల్లో శిక్ష అనుభవించకపోవడంతో అక్కడి ప్రజల్లో పలు అనుమానాలు మొదలయ్యాయి. ఆయన నిజంగానే అనారోగ్యానికి గురయ్యారా లేదా శిక్ష నుంచి తప్పించుకోవడానికి తప్పుడు ఆధారాలు సృష్టించారా అనే ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అనుమానాల వేళ అప్పట్లో సరిగ్గా శిక్ష అనుభవించని కారణంగా థక్సిన్‌కు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కంబోడియా సెనెట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో థాయ్‌లాండ్ ప్రధాని, థక్సన్ కుమార్తె షినవత్ర ఫోనులో మాట్లాడటం సంచలనం రేపడంతో ఇటీవల అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం ఆమెను పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

## సంక్షిప్తంగా..

### 'ఆశ లేకపోతే.. జీవితం లేదు': డికె శివకుమార్




**బెంగళూరు, సెప్టెంబరు 9:** కర్ణాటకలో సిఎం మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆశ లేకపోతే జీవితమే లేదంటూ ముఖ్యమంత్రి పదవిపై డికె తాజాగా ఓ సదస్సులో పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఇండియాటుడే కాంక్లేవ్ సౌత్2025లో డికె శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండో అర్ధభాగంలో ముఖ్యమంత్రి పదవి చేపడతారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికరంగా బదులిచ్చారు. నేరుగా సిఎం పోస్ట్ గురించి ప్రస్తావించకుండా 'దీనికి నేను జవాబు చెప్పను. కాలమే అన్నింటికి సమాధానం చెప్పాలి. చెబుతుంది కూడా. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతోనే జీవించాలి. ఆశ లేకపోతే జీవితమే లేదు' అని వ్యాఖ్యానించారు. అయితే, కర్ణాటకలో సమష్టి నాయకత్వం కొనసాగుతోందని డికె ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండే తమకు అత్యున్నతమని అన్నారు.

### వరదబాధితులకు విరాళంగా బంగారం, వెండి

**చండీగఢ్, సెప్టెంబరు 9:** వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు వంటివి విరాళంగా ఇవ్వడం చూస్తుంటాం. కానీ ఓ గ్రామంలో ప్రజలు ఏకంగా బంగారం, వెండిని విరాళంగా ఇచ్చారు. వాళ్లే హర్యానాలోని నుహ్ జిల్లాలోని మేవాట్ ప్రాంతానికి చెందిన గ్రామస్తులు. ఇటీవల పంజాబ్‌ను భారీ వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. కొండ ప్రాంతాల్లో పడిన వర్షాల కారణంగా దాదాపు 2 వేల గ్రామాలు ప్రభావితమయ్యాయి. వారికి సాయం అందించేందుకు మేవాట్ గ్రామస్తులు ముందుకొచ్చారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వారి శక్తి మేరకు సాయం అందించారు. కొందరు మహిళలు బంగారం, వెండిని కూడా విరాళంగా అందించారు. తలక్‌పురి గ్రామానికిచెందిన 75 ఏళ్ల రహీమితో సహా సోహ్నా బ్లాక్‌లోని నుహ్ గ్రామానికి చెందిన మరికొంతమంది మహిళలు కలిసి రూ.5 లక్షల విలువైన సుమారు 2 కిలోల వెండి, 20 గ్రాముల బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతోపాటు దుప్పట్లు, పొడి రొట్టెలు వంటి వాటిని కూడా ఆ గ్రామస్తులు సాయంగా పంపారు.

### 'ఆపరేషన్ సిందూర్'లో 400 మంది శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ, జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయి. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్‌కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయి అని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్ర స్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు.

### నేపాల్ హింసపై నటి మనీషా కొయిరాలా ఆవేదన

**ముంబయి, సెప్టెంబరు 9:** పొరుగు దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధానికి వ్యతిరేకంగా చెలరేగిన నిరసనలు హింసాత్మకంగా మారి దేశాన్ని అట్టుడికిస్తున్నాయి. ఈ తీవ్ర పరిణామాల నేపథ్యంలో ప్రధాని కెపి శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన దుబాయ్‌లో ఆశ్రయం కోరినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై భద్రతా కారణాలతో నిషేధం విధించడంతో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. దీనికి ప్రభుత్వ అవినీతి కూడా తోడవడంతో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఈ నిరసనలు అనతికాలంలోనే హింసాత్మకంగా మారాయి. మంగళవారం నిరసనకారులు ఏకంగా పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించి నిప్పుపెట్టడంతో పరిస్థితి చేయిదాటిపోయింది. ఈ ఘర్షణల్లో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, తన సొంత దేశంలో జరుగుతున్న హింసపై ప్రముఖ బాలీవుడ్ నటి మనీషా కోయిరాలా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ పరిస్థితులపై స్పందించిన మనీషా కోయిరాలా, ఇన్‌స్టాగ్రామ్‌లో రక్తపు మరకలతో ఉన్న ఒక బూటు ఫొటోను షేర్ చేశారు. ఇది కేవలం ఫొటో కాదు, నేపాల్‌లో జరుగుతున్న హింసకు సాక్ష్యం. ఇది చాలా భయంకరంగా ఉందని ఆమె ఆవేదన చెందారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ

**ఏలూరు/ఢిల్లీ,,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక కోసం ఇతర టిడిపి ఎంపీలతో కలిసి ఉదయం 9.30లకు పార్లమెంట్ కి చేరుకున్నహొఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు భవనంలోని ఎఫ్- 101 వసుధ హాల్ లో జరుగుతున్న పోలింగ్ లో పాల్గొని ఓటు వేసారు.హొఅంతకు ముందు ఉదయం 10 గంటలకు ప్రధాని మోడీ తొలి ఓటు వేశారు. ఆనంతరం తమకు కేటాయించిన సీరియల్ నంబర్లహొ ప్రకారం వివిధ పార్టీల ఎంపీలు వరుసగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆరు గంటలకు ఓట్ల కౌంటింగ్ చేపడతారు. పార్లమెంట్లో ఇప్పుడున్న బలాబలాలహొ ప్రకారం ఎన్డీఏ అభ్యర్థి గెలుపు సునాయాసమేనని భావిస్తున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో పార్టీలకు విప్ వర్తించదు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించే ఈ ఎన్నికలో ఏ పార్టీ ఎంపీ అయినా తమకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు



వేసుకోవచ్చు. ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ , ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిల మధ్య పోరు జరుగుతోంది.హొఎంపీలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు ఇచ్చారు. ?మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలనుకున్న అభ్యర్థి పేరు ఎదురుగా 1 అంకె, రెండో ప్రాధాన్యతా ఓటు వేయాలనుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా 2 అంకె వేస్తారు. ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యత ఓట్లు ఇద్దరికీ సమానంగా వస్తే, రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించి ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా సోమవారం సాయంత్రం ఢిల్లీ వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ ఎన్నికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీలకు నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్హొఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఘనవిజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# నానో ఎరువులు వినియోగించండి

## -వ్యవసాయ అధికారి శివశంకర్



**చాట్రాయి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** రైతులు నానో ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని అధికంగా యూరియా వాడటం వల్ల భూమిలో సారం తగ్గి చౌడుగా మారే అవకాశాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బి.శివశంకర్ అన్నారు. మంగళవారం నానో యూరియా వినియోగం గురించి రైతులకు నేరుగా పంట పొలాలుకు డెమో చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగం వల్ల అధిక దిగుబడి వస్తుందనే ఆలోచనతో ఉన్నారని అది కేవలం అపోహ మాత్రమే అని చెప్పారు. అధిక యూరియా వల్ల భూమిలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని ఆయన తెలిపారు. చాట్రాయి మండలంలో 80% విస్తీర్ణంలో జీలుగ, జనుము, పిల్లి పెసర సాగు చేశారని దీనివల్ల భూమికి 25 శాతం నత్రజని అందుతుందని చెప్పారు. యూరియా బస్తా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ఉందని నానో యూరియాలో నత్రజని ఉందని అని చెప్పారు. దీనివల్ల దిగుబడి పెంచడంతోపాటు నీటి వినియోగాన్ని తగ్గిస్తుందని పర్యావరణానికి మేలు చేస్తుందని ఆయన చెప్పారు. ఒక లీటరు నీటికి 2.4 ఎమ్ ఎల్ నానో యూరియాని కలిపి పిచికారి చేసుకోవచ్చని నానో యూరియాను ఇతర ఎరువులతో కలిపి వాడుకోవచ్చు అని చెప్పారు. అదేవిధంగా యూరియా ప్రైవేట్ దుకాణంలో అధిక ధరలకు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం ఇచ్చినా వారి పేర్లు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని ఆయన చెప్పారు. యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయవరపు పుల్లారావు, కంచర్ల హనుమంతు,గడ్డం ప్రభాకర్ రెడ్డి, కోట జోషి తదితర రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కదం తొక్కిన వైసిపి

## - ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా ర్యాలీ
## - రైతును గాలికి వదిలేసారన్న ముదునూరి

**ప్రభాతవార్త నరసాపురం :** అధికారంలోకి రాకముందు రైతుల కోసమే తమ ప్రభుత్వం రాబోతోందని కల్లబొల్లి కబుర్లు చెప్పిన కూటమి అధికారంలోకి వచ్చాక చివరికి చారేడు యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని యూరియా కోసం రైతులు సిగపట్లు పట్టుకుంటున్నారని ఈ పరిస్థితి రావడానికి కూటమి కారణం కాదా నీ జిల్లా వైసీపీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు. రైతు సమస్యలు నానాటికి కో కొల్లలుగా పెరిగిపోతున్నాయని ఓటమి ప్రభుత్వం మాత్రం రైతుకు అరచేతిలో వైకుంఠం చూపించి గిట్టుబాటు ధరను పూర్తిగా విస్మరించిందన్నారు.



నేడు రైతులు విపత్తు వల్ల నష్టపోయినప్పుడు ఎలాంటి సహకారం అందకపోవడంతో తల్లడిల్లు పోతున్నారన్నారు. ఆర్డిఓ దాసిరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యవసాయ వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



గుడాల గోపి కుమార దత్తాత్రేయ వర్మ మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణ పట్టణ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ వై కే ఎస్ షేక్ బుజి మస్తాన్ షాన్వాస్ ఖాన్ కావలి నాని పట్టణ మండల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాధాకృష్ణపై నిరాధార ఆరోపణలు సరికాదు

## తణుకులో కారుమూరి వ్యాఖ్యలను ఖండించిన నేతలు

తణుకు, సెప్టెంబర్ 9(ప్రభాత వార్త): తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణపై మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు చేస్తున్న నిరాధార ఆరోపణలు సరికాదని తణుకు మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్ ఆరోపించారు. మంగళవారం తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కారుమూరి వ్యాఖ్యలను ఖండించారు. లేని పోని అవాకులు చవాకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాధాకృష్ణపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తణుకు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి పాటుపడుతున్న రాధాకృష్ణకు సహకరించాలి గానీ ఇలా అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడ్డం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను నియోజకవర్గ ప్రజలు విశ్వసించబోరన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి కారుమూరి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరగవరం మాజీ జడ్పీటీసీ సభ్యులు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని మాజీ మంత్రి కారుమూరి చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ కేవలం బురద జల్లేందుకు చేస్తున్న విష ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. గత అయిదేళ్ల కాలంలో అవినీతికి పాల్పడి ఎన్నో అక్రమాలకు కారుమూరి పాల్పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చదలవాడ నాని, పితాని మోహన్, గుబ్బల శ్రీనివాస్, జక్కంపూడి వెంకటేష్, తమరాపు సత్యనారాయణ, దిడ్ల రవికుమార్, చీలి అశోక్, కాసగాని రామకృష్ణ, మెల్లం



మైకేల్, నత్త చంద్ర శేఖర్, మల్లిపూడి ప్రసాద్, కొడమంచిలి కోటి, మెరుపు అమృత్ రావు, మల్లిపూడి శివ, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం:జె. సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : అక్షరాస్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో భీమవరం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం నుండి అన్ని జిల్లాలలో అక్షరాంధ్ర పేరిట ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమం ద్వారా ఎవరైతే వయోజనులు, నిరక్షరాస్యులు ఉన్నారో వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. వయోజన విద్యా లక్ష్యం కేవలం అక్షరాస్యతకే పరిమితం కాకుండా వ్యక్తిగత అభివృద్ధి, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, జ్ఞాన నైపుణ్యాన్ని అందించడం, అక్షరాస్యత పెరగటం, నిరాక్షరాశుల జీవన ప్రమాణాలు మెరుగుపడటం, కొత్త నైపుణ్యాలు సంపాదించడం, ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు మెప్మా వాలంటరీలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ ద్వారా ఏర్పాటు చేసినటువంటి లెర్నర్స్ ప్రైమర్లను, అలాగే వాలంటీర్ కి సంబంధించినటువంటి వాలంటీర్ సూచనల గైడ్ ను ఆవిష్కరించి, భీమవరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మెప్మా వాలంటీర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అక్షరాస్యతా దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించినటువంటి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ప్రకాశం చౌక్ వరకు వాలంటీర్లు,



విద్యార్థులతో అక్షరాస్యత ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి కె.వి వి సత్యనారాయణ, మెప్మా పిడి ఏప్సీబా, డి ఆర్ డి ఎ డిపియం శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, సీఎంఎం ప్రసాద్, సిఓలు, ఆర్ పి లు, మెప్మా వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత నివారించాలి: సి. పి. ఐ

భీమవరం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : జిల్లాలో యూరియా కొరతను నివారించడానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, కోఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవా కేంద్రాల రైతాంగానికి సరిపడా యూరియా, డిఏపి ఇతర ఎరువులను సరఫరా చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, ఎఐటియుసి నాయకులు కిలారి మల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మల్లుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జిల్లాలో యూరియా కొరతను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో భీమవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ రావి రాంబాబుకు వినతి పత్రం అందజేశారు.




ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరతలేదని అధికారులు చెపుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. కోఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి ఎకరాకు 200 కిలోలకు తగ్గకుండా ఎరువులు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, యూరియాను అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సార్వా అదును మీదుందని ఈ పరిస్థితుల్లో యూరియా దొరక్కపోతే పంట దక్కదని ఇదే అదునుగా దళారులు, ఎరువుల షాపుల యజమానులు రైతులను దోచుకుంటున్నారని పరిస్థితులు చేదాటిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగిడి శాంతమూర్తి, ఖాన్ భాష, వీరవల్లి బాబ్జీ, ఫార్వార్డ్ బ్లాక్ డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాసరాజు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వాస్తవా కారణాలను వెలికి తీయండి

## - అమ్మవారి ఆలయ విషయమై నాయకర్ గట్టి చర్యలు





**నరసాపురం ప్రభాతవార్త :**మొగల్తూరు లో పూడి గుడిసెలు కొనసాగుతున్న శ్రీ నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో మంటలు చెలరేగి దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఈ సంఘటనలో గల వాస్తవ కారణాలను తక్షణమే వెలికితీయాలని, పోలీసు శాఖకు ఆదేశించారు. దేవాలయ భక్తుల భద్రతకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మాధవ నాయుడు, నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి కార్యక్రమం ప్రారంభం

**చాట్రాయి, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మొదటి ఫేస్ లో ఎంపిక అయినటువంటి పోతనపల్లి గ్రామంలో మంగళవారం ప్రారంభించారు.ఫ్రంట్ లైన్ లో విలేజ్ ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయినటువంటి ఏఎన్ఎం లో విలేజ్ సెక్రటరీ సచివాలయం స్టాఫ్ మరీ తన సిబ్బంది పాల్గొని ఆది కర్మయోగి పథకం గురించి వివరించారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పెద్దతండ లో ప్రజలతో కలిసి గ్రామ సమస్యలను పరిశీలన చేశారు. విలేజ్ వర్క్ చేస్తూ ప్రజలు చెప్పిన సమస్యల్ని గుర్తిస్తూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను నమోదు చేసుకుంటూ గ్రామంలో పర్యటించారు. ముఖ్యంగా డ్రైనేజ్ తర్వాత చర్చి పక్క నుంచి పొలాల్లోకి వెళు న్న నీళ్ళని నిలుపుదల చేయమని వాటర్ ట్యాంకు అంగన్వాడి బిల్డింగ్స్ ఇవన్నీ కూడా సమస్యల్ని తెలియజేశారు వారు చెప్పిన సమస్యలు అన్నిటినీ నమోదు చేసుకున్నారు. సమస్యలను



గ్రామసభలో చర్చించి ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.విజన్ 2030లో పొందుపరిచి యాక్షన్ ప్లాన్లో భాగంగా విలేజ్ సెక్రటరీ నుంచి ఎండిఓ వరకు బాధ్యత తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమలో ఐ టి డి ఏ ఉప విద్యాశాఖ అధికారి రవిప్రసన్నకుమార్, విద్యా శాఖ అధికారి బ్రహ్మచారి రఘు,నాగమణి నూరజహాన్,గాయత్రీ, సెక్రటరి నాగరాజు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించగా పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై కోతులు దాడి

## - తీవ్ర గాయాలతో ఏలూరు తరలింపు

**చాట్రాయి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చాట్రాయికి చెందిన వృద్ధురాలుపై కోతులు తీవ్రంగా దాడి చేయడంతో మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆశ్రమ హాస్పటల్ కు తరలించారు. చాట్రాయికి చెందిన రాచకొండ వెంకటరత్నమ్మ(75) ఇంటి వద్ద ఉండగా కోర్టులో మూగుమ్మడిగా వచ్చి తీవ్రంగా గాయపరిచాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో కోతులు, బీభత్సం సృష్టించగా కేకలు పెట్టడంతో చుట్టుపక్కల వారు రావడంతో కోతులను తరిమికొట్టారు. ఇటీవల కాలంలో కోతులు చాట్రాయిలో దాదాపుగా పదిమందిని పైగా గాయపరిచాయి. కోతులు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకునే వారు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# అర్ధరాత్రి దాటాక అమ్మవారి గుడి దగ్ధం

## కీడు సెంకించిన గ్రామస్తులు - ఎస్పీ సహా పోలీస్ అలర్ట్

**ప్రభాతవార్త మొగల్తూరు నరసాపురం :** మొగల్తూరులో మంగళవారం సంక్లిష్ట పరిస్థితి ఏర్పడింది. దీంతో జిల్లా ఎస్పీ తో సహా పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. మొగల్తూరు సెంటర్లో ఎన్నో ఏళ్లుగా ముత్యాలమ్మ తల్లి పూరిగుడిసెలో ఉంటుంది. అక్కడే అమ్మవారికి జాతరలు ధూప దీప నిత్య నైవేద్యాలు చేస్తారు. మొగల్తూరు తో పాటు పరిసర ప్రాంత ప్రజలకు అమ్మవారి పట్ల ఎంతో నమ్మకం సెంటిమెంటు ఉన్నాయి. అర్ధరాత్రి దాటాక అమ్మవారి పూరిపాక దగ్ధమైంది. దీంతో భక్తులు ముఖ్యంగా మహిళలు విస్తు పోయారు. అమ్మవారి గుడి పూర్తిగా బూడిద కావడం పట్ల కీడు సెంకించారు. ఎస్పీ, డీఎస్పీ తో పాటు నర్సాపురం మొగల్తూరు పోలీసులు పూర్తిగా అప్రమత్తమై తగిన చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఇది ఏమైనా ఉద్దేశపూర్వక చర్య



మతపరంగా రెచ్చగొట్టడానికి తీసుకున్న ఆకతాయి పనా అనే విషయమై పరిశీలిస్తున్నారు. ఇప్పటికే కొందరిని ప్రశ్నించడం జరిగిందని తెలిసింది.

# సీసలిలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ 144 సెక్షన్ అమలు

కాళ్ళ ఆగస్టు 9, (ప్రభాతవార్త):మండలంలో సీసలిలో స్థలం విషయంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. సీసలి పోలేరమ్మ దేవాలయ0 వద్ద స్థల వివాదం చిలికి చిలికి గాలి వాన అయింది. , ఈ సంఘటనలో ఇరువర్గాలకు మధ్య జరిగిన ఘర్షణలో కొంతమందికి గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. గ్రామంలో 144 సెక్షన్ అమలుపరుస్తున్నారు. రెవెన్యూ పంచాయతీ పోలీస్ శాఖల వారు సా సాంద్రస్యంగా సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 23 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.



# యన్ కే మాస్టారు కు గుఱ్ఱం జాషువా శత జయంతి అవార్డు.

పెనుమంట్ర-ప్రభాతవార్త :ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్.కే. నాగేశ్వరరావు కు మహాకవి గుఱ్ఱం జాషువా శత జయంతి అవార్డు అందుకున్నారు. ఆదివారం భీమవరం లోని మెయిన్ గ్రంధాలయం వేదిక పైన జరిగిన రాష్ట్ర భాషా, సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉషోదయ ఫౌండేషన్ నిర్వహించిన గుఱ్ఱం జాషువా శత జయంతి వేడుకల్లో ఈ అవార్డు లభించింది గడచిన ఐదు వసంతాలుగా తెలుగు సాహిత్యానికి నాగేశ్వరరావు మాస్టారు చేసిన సేవలకు గాను ఈ ప్రతిష్టత్మాక పురస్కారం ఇస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు యు.వి. రత్నం, డా. ధనాని ఉషారాణి అన్నారు. గుఱ్ఱం జాషువా అవార్డు పొందిన వీరిని పలువురు సాహితీ వేత్తలు, విద్యా రంగ ప్రముఖులు అభినందించారు.



## రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం - రైతుపోరు బాటలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్

### మాజీ ఎమ్మెల్యే అని అడ్డుకున్న పోలీసులు

నూజివీడు, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం ఆయన వైసిపి ఆధ్వర్యంలో రైతుల పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. నూజివీడులో రైతు పోరు కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాలనుంచి వచ్చిన రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ వందలాదిమందితో వెళ్ళుచుండగా ఆయనను నూజివీడు పోలీసులు అడ్డుకున్నారు. 10 మందితో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేసేందుకు మాత్రమే పోలీసులు అనుమతించారు . దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ సబ్ కలెక్టర్ కార్యాలయం వెళ్లకుండానే ఆగిపోయారు. ద్వారకా ఏస్టేట్ లోని తమ నివాసంలో మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో యూరియా కొరత ఎక్కువగా ఉందన్నారు. యూరియా ధర రూ. 240 ఉండగా ప్రైవేట్ వ్యాపారస్తులు రూ. 500 కు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. ఈ ప్రాంతంలో మామిడి రైతులకు నష్టపరిహారం ఇస్తానని చెప్పి సీఎం చంద్రబాబు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రైతులకు



ఇవ్వలేదన్నారు. నూజివీడు నియోజకవర్గం లో కూడా స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయడం లేదన్నారు. నూజివీడు పట్టణంలోని పెద్ద చెరువుకు గండిపడి ఏడాది గడిచినప్పుడుకి ఇంతవరకు శాశ్వతంగా మరమ్మతులు చేయలేదన్నారు. వచ్చే ఎన్నికలలో వచ్చే ఎన్నికలలో చంద్రబాబు ఓటమి జగన్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణంలోని వైసీపీ కౌన్సిలర్లు, చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి మండలాలనుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుకు యూరియా అందించలేని దుస్థితిలో కూటమి

### 'అన్నదాత పోరు'లో పాల్గొన్న మాజీ మంత్రి కారుమూరి

**తణుకు, సెప్టెంబర్ 9(ప్రభాత వార్త):** రైతులకు యూరియా కూడా అందించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తోందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. అన్నదాత పోరు కార్యక్రమానికి తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయానికి తణుకు నుంచి మాజీ మంత్రి కారుమూరితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ పంట పుష్కలంగా పండి అధిక దిగుబడి వచ్చే క్రమంలో ఉపయోగించే యూరియా కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆయా సొసైటీల వద్ద క్యూలో నిలబడి ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు. పైగా యూరియా కోసం రైతులు ఎదురు చూస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం యూరియా, పురుగుమందులు వాడకం వలన క్యాన్సర్ వంటి రోగాలు వస్తున్నాయని, తక్కువగా ఉపయోగించాలని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. ఏ రైతును కదిలించినా తీవ్ర దుఃఖంలో ఉన్నారని పెట్టుబడి సాయంలేక, భారీ వర్షాలకు పంట నీటమునిగి ఇబ్బందులు పడ్డా ఇన్సూరెన్స్ అందించకపోవడం వంటి పరిస్థితుల్లో రైతులు అల్లాడిపోతున్నారని స్పష్టం చేశారు. ఇలానే కొనసాగితే వరి పండించే రైతు కనుమరుగైపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తణుకు మండలం దువ్వ గ్రామంలో



కొంతదూరం ట్రాక్టరుపై ప్రయాణించారు. తణుకు నియోజకవర్గంలోని పట్టణం, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి తాడేపల్లిగూడెంకు పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, అత్తిలి, ఇరగవరం మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఉండవల్లి జానకి, బుద్దరాతి భరణిప్రసాద్, పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి వద్లూరి సీతారాం, లీగల్ సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి, పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు జల్లూరి జగదీష్, తేతలి మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, దువ్వ సర్పంచ్ అడ్డా బాబు, పైబోయిన ఏసుబాబు, వీరమల్లు ఫణీంద్రకుమార్, కారుమంచి యోహాన్, పుల్లెపు సూరిబాబు, ఎస్వీ జాకబ్‌బాబు, పైడి సాయిసూర్య, వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి పోలవరం నియోజకవర్గంలో రైతు పోరు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: చింతలపూడి, పోలవరం నియోజక వర్గాల నాయకుల పిలుపుమేరకు జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ పరిధిలో పట్టణంలో జెట్టి గురునాథరావు కార్యాలయం వద్ద నుండి పాత బస్టాండ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కదం తొక్కిన రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు. పాత బస్టాండ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన సభలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెల్ల%శీ% బాలరాజు ఏలూరు పార్లమెంట్ పరిశీలకులు కారుమూరు సునీల్ కుమార్, ఏలూరు జిల్లా పరిశీలకులు వంకా రవీంద్ర ఎమ్మెల్సీ, ఏలూరు జిల్లా రైతు అధ్యక్షులు వాసిరెడ్డి



మధు ముఖ్య అతిథులుగా పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్ పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కర్పూరం గుప్త తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విమర్శలకు ఖండన

అత్తిలి -సెప్టెంబర్ 9( ప్రభాతవార్త):మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఇటీవల తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణపై చేసిన ఆరోపణలను మండల టీడీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ అత్తిలి మండల అధ్యక్షుడు పోలిశెట్టి చందు చెప్పారు అత్తిలి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలోనే రూ. 1200 కోట్లు అవినీతి జరిగిపోయిందని చెబుతున్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు 1640 కోట్లు ధాన్యంబకాయలను కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతులకు చెల్లించిందన్నారు. రైతులకు కావాల్సిన యంత్రీకరణ పనిముట్లను అందించి, వారికి మేలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. వైసీపీ హయాంలో టీడీఆర్ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అత్తిలి డీసీ చైర్మన్ నల్లూరి సురేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా



కూటమి ప్రభుత్వం కాలువలను ప్రక్షాళన చేసిందన్నారు. రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి కారుమూరి చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన ఖండించారు. గత ఐదేళ్ల కాలంలో కారుమూరి చేసిన అవినీతిని తణుకు నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. అత్తిలి మండల టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశం లో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆల్తి అజయ్ కుమార్, అత్తిలి పట్టణ టిడిపి అధ్యక్షుడు కోరిపల్లి ప్రసాద్,అత్తిలి సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి గోపికృష్ణ,కోరిపల్లి హరి, మండల టిడిపి మాజీ కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను మితంగా వాడాలి.- వ్యవసాయాధికారి భవాని.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: రైతులు యూరియాను అధికంగా వాడరాదని మితం గా వాడాలని వ్యవసాయ అధికారిని భవాని సూచించారు. యూరియా కు బదులుగా నానో యూరియా ను ఎకరమునకు అర లీటరు చొప్పున వాడాలని సూచించారు. వరి పంటకు ఎకరమునకు 30 kg ల చొప్పున 3 డోసు లలో 90 కేజీ లు మాత్రమే వాడాలని తెలియచేసారు. ఉద్యాన పంటలకు కూడా యూరియా ను మితం గా వాడాలని యూరియా బదులుగా నానో యూరియా వాడాలని తెలియచేసారు. రబీ సీజను అవసరాలకు ఇప్పటినుండే యూరియా కొనుగోలు చేయరాదని తెలియ చేశారు. అన్ని సహకార సంఘాల లో యూరియా అందుబాటులో ఉంచుతామని, యూరియా



అయిపోయిన వెంటనే మరల సహకార సంఘాలకు యూరియా అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తామని , అలాగే ఎరువుల పంపిణీ లో సమస్య ల కొరకు ప్రతి రైతు సేవా కేంద్రము లలో టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేశామని మండల వ్యవసాయాధికారి భవాని తెలియచేసారు.

## 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి రామానాయుడు..

పాలకొల్లు ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఆయన జండా ఊపి వాహనాన్ని స్వయంగా నడిపారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఎత్తున వైద్య సాయం అందిస్తుందని తెలిపారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో 108 అంబులెన్స్ వాహనాలు మరమ్మతులు గురైన పట్టించుకోకపోవడంతో అరకొర సేవలే అందాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆలోచనతో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో 21 వాహనాలు ఉండాల్సి ఉండగా 11 వాహనాలు కొత్తవి మంజూరయ్యాయని, తొలిగా నాలుగు వాహనాలు వచ్చాయని చెప్పారు. మరో 10 వాహనాలకు మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి



తీసుకురానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి ను రద్దు చేయగా ఈ మంచి ప్రభుత్వం పునరుద్ధరించి పేద మధ్యతరగతి వర్గాలకు సాయం అందిస్తుంది అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం మందిస్తున్నట్లు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే 14 నెలల్లో 6.50 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధిగా అందజేసినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో మేలు చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

## దానగూడెం బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కైకలూరు సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) : ఈ నెల 5వ తారీఖున కైకలూరులో జరిగిన ఘర్షణలో గాయపడిన దానగూడెం గ్రామ యువకులను కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం కైకలూరు పట్టణంలోని దానగూడెం గ్రామములో బాధిత కుటుంబ సభ్యులను మరియు గ్రామస్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గాయపడిన యువకులతో మాట్లాడానని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఇకపై ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటానని సంఘటనకు కారకులైన వారు పోలీస్ వారి అదుపులో వున్నారని తెలిపారు. అనంతరం గ్రామస్థుల పలు సమస్యలు తెలుపగా ఊరిలో పర్యటించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గ్రామానికి రోడ్లు మరియు కమ్యూనిటీ హాల్ కోరగా తక్షణమే



స్పందించి ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు మరియు నరేగా నిధులతో సీసీ నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. ఇకపై నియోజకవర్గంలోని ప్రజలందరూ కులాలు మతాలకు అతీతంగా సోదరుల వలే కలిసి ఉండాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహుల వలలో పడకుండా జాగ్రత్త వహించాలి అని అన్నారు. తమ గ్రామస్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన కామినేనికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాంట్-వైజ్‌ప్లస్ మొబైల్ అప్లికేషన్ పై " శిక్షణ కార్యక్రమం,

పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, కాబి ఇంటర్నేషనల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్లాంట్‌వైజ్‌ప్లస్ మొబైల్ అప్లికేషన్ పై "మాస్టర్ శిక్షకుల శిక్షణా కార్యక్రమము సహ పరిశోధనా సంచాలకులు డా.టి.శ్రీనివాస్ అధ్యక్షతన పరిశోధన స్థానంలో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా కాబి సంస్థ నుండి విచ్చేసిన మధు మంజరి, అగ్రి - డిజిటల్ కో-ఆర్డినేటర్గా జరయ్యారు. ఈ సందర్భంగా డా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితులు మరియు మొబైల్ విప్లవం దృష్ట్యా వ్యవసాయ సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు చేరువచేయాలనే ఉద్దేశ్యంతో కాబి ఇంటర్నేషనల్ సంస్థ వారు ప్లాంట్‌వైజ్‌ప్లస్ అనే మొబైల్ అప్లికేషన్ ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ డిజిటల్ సాధనాన్ని రైతులకు పూర్తి స్థాయిలో చేరవేయడాని రెండురోజులపాటు "మాస్టర్ శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని" నిర్వహిస్తున్నామని తెలిపారు. మధు మంజరి మాట్లాడుతూ ప్లాంట్‌వైజ్‌ప్లస్ అనేది కాబి నేతృత్వంలోని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అన్నారు. ఇది పంట నష్టాలను



తగ్గించడం ద్వారా ఆహార భద్రతను పెంచడం మరియు గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. . ఈ మొబైల్ అప్లికేషన్ సమగ్ర పురుగులు, తెగుళ్ళ నివారణలో ఆచరణాత్మక సమాచారాన్ని అందిస్తుందన్నారు. దీని వల్ల వరిలో పురుగుమందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించడానికి ఇతోధికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుటేరు, నెల్లూరు, బాపట్ల వరి పరిశోధనా స్థానానికి చెందిన శాస్త్రవేత్తలు, విస్తరణ కేంద్రాల శాస్త్రవేత్తలు మరియు వివిధ డివిజన్ ల వ్యవసాయ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

## నిర్ణీతగడువులోగాభాదితుల సమస్య లకు పరిష్కారంచూపాలి: అద్నాన్ నయీమ్ అస్మి



- సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) : ప్రజా పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులకుజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశించారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం" కార్యక్రమంలో 13 అర్జీల స్వీకరించి ఆయన మాట్లాడారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులనొక్కి చెప్పారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/ అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై అర్జీలను ఎస్పీ స్వీకరించారు.

## భారత ఆత్మనిర్భర్ లక్ష్యంలో ఉక్కు పరిశ్రమదే కీలక పాత్ర

భీమవరం ప్రభాతవార్త ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం సాధనలో ఉక్కు పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఇండియన్ స్టీల్ అసోసియేషన్ (ఐ ఎస్ ఎ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో సోమవారం ప్రారంభమైన 6వ ఐ ఎస్ ఎ స్టీల్ కాన్క్లేవ్‌లో ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని ప్రసంగించారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో ఉక్కు పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, ఇది దేశ జీడీపీలో దాదాపు 2% వాటాను కలిగి ఉందని తెలిపారు. దేశ ప్రగతికి, స్వయం సమృద్ధికి ఇది చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా ఉక్కు డిమాండ్ రెండంకెల వృద్ధిని నమోదు చేసిందని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వానికి నిదర్శనమని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. లక్ష్య సాధనలో ప్రధానంగా ఉక్కు పరిశ్రమలో డీకార్బనైజేషన్ మరియు గ్రీన్ స్టీల్ మిషన్ అమలు చేయటం, టెక్నాలజీ అనుసరణ ద్వారా పరిశ్రమ దీర్ఘకాలిక స్థిరత్వం, పోటీ సామర్థ్యం పెంపు చేయటం, ముడి పదార్థాల భద్రతా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి పరిష్కార మార్గాలను సూచించడంలో ISA విలువైన పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.

### కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యత: గంటా త్రిమూర్తులు



భీమవరం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సామాజిక బాధ్యతతో సహాయం అందించడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు. గాయపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారి నల్లమట్టి సాయి మహేంద్ర ఇంటికి సోమవారం వెళ్లిన ఆయన బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. భీమవరం మూడో వార్డు కళభవన్ వీధిలో బాలుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, తల్లి సత్యవతి కి ధైర్యం చెప్పారు. మానవతా దృక్పథంతో తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందించారు చైర్మన్ త్రిమూర్తులు . మంచి వైద్యం అందించాలని, ప్రభుత్వం నుంచి వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే స్వయంగా మరింత సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు .

## కల్తీ మద్యం అమ్మకాలు జరగటం లేదు ఎక్సైజ్ సిఐ శ్రీనుబాబు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి కల్తీ మద్యం అమ్మకాలు జరగడంలేదని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనుబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆగస్టు నెలలో జంగారెడ్డిగూడెం మండలం వేగవరం లో 219 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని కేసు నమోదు చేసి,వారిని రిమాండ్ కు పంపించామని తెలిపారు.తర్వాత విచారణలో సదరు మద్యం సీసాలకు మూతలను సప్లై చేసిన విజయవాడకు చెందిన మరొక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు. వారిని పోలీస్ కస్టడీలో విచారించడం జరుగుతుందన్నారు. సదరు కేసులో పట్టుబడిన మద్యంలో ఎటువంటి వేరే రసాయనిక పదార్థాలు కలపబడలేదని,సీసాలోని కొంత నీటితో మాత్రమే నింపినారని కాకినాడ గవర్నమెంట్ రీజనల్ ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ లాబరేటరీ వారు నివేదిక అందించారని సి ఐ శ్రీను బాబు తెలిపారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో నిరంతరం దాడులు జరుపుతున్నామని ఈ సందర్భంగా ఆగస్టు వరకు నాటు సారా కేసులు 29, బెల్లం ఊట కేసులు 12, అనధికార మద్యం అమ్మకాల కేసులు 42, సుంకం చెల్లించని మద్యం అనగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చే మద్యం కేసులు 20, ఇతరత్రా కేసులు 14, కలిపి మొత్తం 117 కేసులు నమోదు చేశామని,113 మంది వ్యక్తులను అరెస్టు చేశామని,4 వాహనాలను సీజ్ చేశామని సీఐ తెలిపారు. ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని,నిరంతరం సర్కిల్ పరిధిలో నిఘా ఉంచి దాడులు నిర్వహిస్తున్నామని సీఐ శ్రీనుబాబు తెలిపారు.



వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377



తాడేపల్లి కార్యాలయంలో, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, తన కుమారుని వివాహానికి ఆహ్వానించి శుభలేఖ అందజేసిన పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ఆయన సతీమణి ముదునూరి శారదావాణి
ప్రభాతవార్త నరసాపురం

## మద్ది దేవాలయానికి రూ.2,14,452 లు సమకూరింది

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ. 2,14,452 లు సమకూరిందని కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

## ఉపాధ్యాయునికి సత్కారం.



అత్తిలి/ గణపవరం-సెప్టెంబర్ 9 ( ప్రభాతవార్త) : కాశిపాడు మోడల్ ప్రైమరీ పాఠశాల నెంబర్ 2 లో ఉపాధ్యాయుడు ఓరుగంటి శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన సందర్భంగా ఘనంగా సన్మా నించారు. గ్రామ సర్పంచ్ తెర్లి నాగరాజు , కూటమి నాయకులు చరణ్ , సుధాకర్ రాజు , ఎస్ ఎం సి ఛైర్పర్సన్ వార విజయకుమార్, వైస్ చైర్మన్ మత్తి రాజ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు చల్లా కృష్ణ, కలిదిండి ప్రసాద్, డీవీఎల్ పార్వతి,మద్దాల అర్జున్, ఎం ఎల్ ఎస్ ఎస్ నారాయణ,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణకు అధిక ప్రాధాన్యత



అత్తిలి- సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) : బాలికల సంరక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తోందని ఐసిడిఎస్ మంచిని సెక్టార్ పర్యవేక్షకురాలు వి.కనకమహాలక్ష్మి అన్నారు.ఆరవల్లి ఉన్నత పాఠశాలలో ప్లస్ 2 విద్యార్థులకు మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంలో భాగంగా కౌమార బాలికలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తహీనత పై ఆరోగ్యశాఖ పర్యవేక్షకుడు దినేష్ వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు ఉండ్రాజవరపు రాణి, టీ మహాలక్ష్మి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్క్ ఫోర్సులలో గల మహిళలతో సెల్ఫీలు తీయరాదు.



అత్తిలి -సెప్టెంబర్ 9 (ప్రభాత వార్త) : ఉన్నత విద్య, వృత్తి శిక్షణ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే మహిళల చేత సెల్ఫీలు తీయరాదని ఐసిడిఎస్ తణుకు సిడిపివో ఎం.శ్రీలక్ష్మి అన్నారు.అత్తిలి గ్రామపంచాయతీ వద్ద మిషన్ సంకల్ప లో భాగంగా మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలు చదువుకు వెళుతున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండడానికి నైపుణ్య అభివృద్ధిని సాధించాలని కోరారు. ఐసిడిఎస్ అత్తిలి పర్యవేక్షకురాలు ఎం. విజయ కుమారి వృత్తి విద్య మహిళా శిక్షకురాలు మహతి, అంగన్వాడీ కార్యకర్తలు డి. కుమారి, పద్మ, హెచ్ పద్మశ్రీ,, కే తేజ కుమారి, ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 'దక్ష ' ట్రైలర్‌పై అల్లు అర్జున్ ప్రశంసలు
## సెప్టెంబరు 19న విడుదల..



మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష ది డెడ్‌లీ కాన్స్పిరసీ'. ఇందులో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ, కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఇందులో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, సెన్సార్ బోర్డ్ నుంచి యు/ఎ సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా విడుదల చేసి, చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తన ట్వీట్‌లో.. నా మిత్రురాలు, ఆప్తురాలైన లక్ష్మీ మంచుకి, ఆమె తదుపరి చిత్రం దక్షకు శుభాకాంక్షలు. మీకు ఆత్మీయమైన నా ప్రేమను తెలియజేస్తున్నాను. మీరు, మోహన్‌బాబు కలిసి తెరపై కనిపించడం చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వంశీ కృష్ణ మల్లా చిత్ర బృందానికి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు వంశీ కృష్ణ మల్లా మాట్లాడుతూ, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సార్‌కు థ్యాంక్స్. ఆయనకు ట్రైలర్ నచ్చినందుకు చాలా చాలా హ్యాపీగా ఉంది. దుబాయ్‌లో జరిగిన సైమా2025 వేడుకల్లోనూ ట్రైలర్‌ను ప్రదర్శించగా, అక్కడ కూడా అందరికీ నచ్చింది. ఈ సినిమాపై ఎంతో నమ్మకంతో ఉన్నాం. మా సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచు లక్ష్మీ ఇప్పటి వరకు చేయని అద్భుతమైన పాత్రని ఇందులో చేశారు. అలాగే మోహన్ బాబుని, మంచు లక్ష్మిని ఏకకాలంలో డైరెక్ట్ చేసే అవకాశం వచ్చినందుకు చాలా హ్యాపీ. సినిమా చాలా బాగా వచ్చింది. సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. అందరూ ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ, సముద్రఖని, మలయాళ నటుడు సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా, రంగస్థలం మహేష్, జెమినీ సురేష్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: అచు రాజమణిఛాయాగ్రహణం: గోకుల్ భారతి, నృత్య దర్శకురాలు: బృంద స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వంశీ కృష్ణ మల్లా.


జెనీలియా

# కనకరత్నమ్మ కొడుకు కావడం
## గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను అల్లు అరవింద్..

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి కనకరత్నమ్మ దశదిన కర్మనుసోమవారం నాడు నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో పాటుగా రామ్ చరణ్, సాయి ధరమ్ తేజ్‌ఇలా మెగా హీరోలంతా అల్లు కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ తన తల్లి గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. పరిపూర్ణమైన జీవితాన్ని గడిపిన అల్లు కనకరత్నమ్మ గురించి ఆయన ఇంకేం చెప్పారంటే..మా అమ్మ ఇహలోకాల్ని వదిలి పరలోకాలకు ప్రయాణించే మొదటి రోజుని సంతోషంగా నిర్వహించాం. మా అమ్మ 11వ రోజుని సెలెబ్రేట్ చేశాం. అలా ఎందుకు సెలెబ్రేట్ చేశామన్న వివరణ అందరికీ ఇవ్వాలని అనిపించింది. మా తల్లి చనిపోయినప్పుడు మా ఫ్యామిలీ మెంబర్స్ అంతా కూడా కొంత బాధపడ్డాం. మా తల్లి మా నుంచి విడిపోయిందని బాధపడ్డాం కానీ ఓ రెండు గంటల తరువాత దాన్నుంచి బయటకు వచ్చాం. మా తల్లిని సంతోషంగా సాగనంపాలని నిర్ణయించుకున్నాం. నాకు తెలిసి ఇటువంటి ఈ 94 ఏళ్ల సుదీర్ఘమైన జీవితం ఎవ్వరికీ కలిగి ఉండకపోవచ్చు. వెయ్యి చిత్రాలకు పైగా నటించిన అల్లు రామలింగయ్య భార్యగా జీవితాన్ని సాగించారు. ఆమె కన్నవారిలో నేను ఉన్నాను. నా గురించి ఎద్దగా చెప్పుకోవాల్సిన పని లేదు. మెగాస్టార్, గొప్ప మానవతావాది లాంటి చిరంజీవిని అల్లుడిలా పొందారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అల్లు అర్జున్, రామ్‌చరణ్, అల్లు శిరీష్, అల్లు వెంకటేష్ వంటి మనవళ్లను చూశారు. వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ఇలా మా కుటుంబంలో ఎంతో మంది స్టార్స్ ఉన్నారు. వారందరినీ మా అమ్మ చూస్తూ సంతోషించేవారు. 12 మంది ముని మనవళ్లు, మనవరాళ్లతో సంతోషంగా గడిపేవారు. ఆమె తుది ప్రయాణంలో ఇలా ముని మనవళ్లు, ముని మనవరాల్లు పాల్గొన్నారు.



.పదహారేళ్ల బాలిక రాట్నం ఉడుకుతుంటే.. యువకుడైన రామలింగయ్య చూసి ఇష్టపడ్డారు. అలా వారిద్దరి ప్రయాణం మొదలైంది. మా నాన్న హార్డ్ కోర్ కమ్యూనిస్టు. మా నాన్న అర్ధరాత్రి సహచరులతో వచ్చినా సరే మా అమ్మవండి పెట్టేవారు. నేను మా అమ్మ కడుపులో ఉండగా మా నాన్నని కడలూరు జైల్లో పెట్టారు. స్వతంత్ర్య పోరాటం, కమ్యూనిస్టుగా ఉండటం, జైలుకు వెళ్లడం వంటివి జరుగుతుండేవి. అయితే ఆ తరువాత ఎక్కువ అవకాశాలేవీ రాలేదు. ఆ సమయంలో కుటుంబ పోషణ కష్టంగా ఉండేదని మా అమ్మ చెబుతుండేవారు. మూగ మనసులుతరువాత స్టార్డం వచ్చింది. అలాంటి ప్రయాణం సాగించిన వ్యక్తి జీవితా న్ని వివరంగా చెప్పాలని అనుకుంటున్నాను. అల్లు అర్జున్ ఆర్య సక్సెస్ చూసిన తరువాతే మా నాన్న చనిపోయారు. అంటే మనవడి సక్సెస్ చూసిన తరువాత ఆయన చనిపోయారు. నాన్న గారు చనిపోయిన తరువాత కూడా మా తల్లి ఒంటరిగానే ఉంటూ వచ్చారు. మాతల్లి కోసం డాక్టరైన మా చెల్లి వసంత లక్ష్మీ, అక్కని కూడా పక్క ఇంట్లోనే పెట్టాను. మా బంధువు కాకపోయినా.. కూతురి కన్నా ఎక్కువగా ప్రేమించి, దగ్గరుండి చూసుకున్న టేక్ కేర్ లక్ష్మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఆమెకు ఎంత డబ్బు ఇచ్చినా కూడా రుణం తీరేది కాదు. పక్కింట్లోనే ఉండి డాక్టర్ వెంకటేశ్వరరావు నిరంతరం పర్యవేక్షిస్తుండేవారు. ఆమెకు చివరి క్షణాల్లో చిరంజీవికి ఆమెను చూడడానికి వచ్చారు.ఆమె సంతోషంతో కళ్లు తెరిచి.. ఏదో చెప్పాలని ప్రయత్నించారు. అంతలా ఆమెకు చిరంజీవి గారంటే ఇష్టం. కూడా మా అమ్మగారంటే చాలా ఇష్టం. ఇలా మా కుటుంబంలో ప్రతీ ఒక్కరితోనూ ఆమెకు ఎంతో అనుబంధం ఉంది.అలాంటి గొప్ప తల్లి కడుపున పుట్టడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న జాన్వీకపూర్..



దివంగత నటీమణి శ్రీదేవి కూతురిగా, ప్రముఖ నిర్మాత బోనీకపూర్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ చిన్నది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే తన అందంతో అభిమానులను మాయ చేసింది. అటు తెలుగు ఆడియన్స్ కూడా ఈ ముద్దుగుమ్మ తెలుగులో నటించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి తోడు శ్రీదేవి కూడా తన కూతురి మొదటి ఎంట్రీ సీనియర్ ఎన్టీఆర్ మనవడు జూనియర్ ఎన్టీఆర్ తోనే జరగాలి అని, తన కోరికను జూనియర్ ఎన్టీఆర్ తో చెప్పిందట. ఆయన ఈ విషయాన్ని గతంలో చెప్పగా.. జాన్వీకపూర్ కూడా తన తల్లి కోరికను నెరవేరుస్తూ.. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమయ్యింది. గంటలపాటు తీవ్ర భావోద్వేగంతో ఉండిపోయాం: అల్లు అరవింద్ అలా మొదటి సినిమాతోనే మంచి విజయం అందుకున్న ఈమె.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.. కేవలం తనకున్న క్రేజ్ కారణంతోనే తెలుగు తొలి చిత్రం దేవర కోసం ఏకంగా రూ.5కోట్లు తీసుకొని సరికొత్త రికార్డు సృష్టించింది జాన్వీ కపూర్. ఇకపోతే జాన్వీ కపూర్ కి కూడా.. కానీ అసలు విషయాన్ని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు బోనీకపూర్.

# ది బ్యూటిఫుల్ అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ రిలీజ్



రోషన్, ప్రదీప్ అద్వైతం, స్వప్న సినిమాస్,ఆనందిఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ ఛాంపియన్ నుంచి చంద్రకళగా యంగ్ హీరో రోషన్ ప్రస్తుతం తన లేటెస్ట్ ఫిల్మ్ ఛాంపియన్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఛాంపియన్ ఫస్ట్ లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. మేకర్స్ ఇప్పుడు సినిమా హీరోయిన్ ను పరిచయం చేశారు. స్వప్న సినిమాస్ కొత్త ట్యాలెంట్ ని వెలుగులోకి తీసుకురావడంలో ముందువరుసలో వుంటుంది. బ్లాక్‌బస్టర్ సీతా రామంతో తెలుగులోకి అడుగుపెట్టిన మృణాల్ ఠాకూర్ అందుకు నిదర్శనం. ఇప్పుడు ఆమె పరిశ్రమలో అత్యంత బిజీగా ఉన్న నటీమణులలో ఒకరు. ఆ ట్రెడిషన్ ని కొనసాగిస్తూ, ఛాంపియన్‌లో ట్యాలెంటెడ్ మలయాళ నటి అనస్వర రాజన్‌ను పరిచయం చేస్తోంది.

ఆమె పుట్టినరోజు సందర్భంగా, చంద్రకళగా అనశ్వర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ రెట్రోస్టైల్ దుస్తులలో గాజులు, సింధూరంతో అందంగా కనిపించింది. కథలో ఇంపాక్ట్ క్రియేట్ చేసే పాత్రను ఫస్ట్‌లుక్ చూస్తే అర్ధమోతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్. మాధీ, సంగీతం మిక్కీ జె. మేయర్. ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి. ఇతర తారాగణం, సిబ్బంది వివరాలు త్వరలో తెలిజేస్తారు.

తారాగణం: రోషన్, అనస్వర రాజన్.సాంకేతిక సిబ్బంది:నిర్మాణ బ్యానర్లు: స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్,సమర్పణ: జీ స్టూడియోస్‌దర్శకత్వం: ప్రదీప్ అద్వైతం, డిఓపి: ఆర్ మాధీ,సంగీతం: మిక్కీ జె మేయంఆర్ట్ డైరెక్టర్: తోటతరణి, పీఆర్వో: వంశీశేఖర్.

# టాలీవుడ్ లో సత్తా చాటుతున్న తెలుగమ్మాయి



సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. మిగతా భాష ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువగా ఇస్తారని.. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై తమ గొంతును వినిపించారు. ముఖ్యంగా అంజలి, అనన నాగళ్ళ ఇలా ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ సత్తా చాటే ప్రయత్నం చేశారు కానీ సొంత భాషలో అవకాశాలు రాకపోవడంతో పరాయి భాషలో అవకాశాలు అందుకొని.. అక్కడ స్టార్ హీరోయిన్ లుగా చలామణి అవుతున్నారు. కానీ ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్లు కూడా టాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బేబీ సినిమాతో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకట్టుకుంది వైష్ణవి చైతన్య. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో తెలుగమ్మాయి కూడా వచ్చి చేరింది. ఆమె శివాని నాగారం. తాజాగా వచ్చిన ఖిలిటిల్ హార్ట్స్ఖి అనే సినిమాతో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. అసలు విషయంలోకి వెళ్తే... షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టి ఇప్పుడు బిగ్ స్క్రీన్ లో సత్తా చాటుతూ ముందుకు వెళ్తోంది హైదరాబాదీ అమ్మాయి. ప్రస్తుతం 90ఎస్ బయోపిక్ ఫేమ్ మౌళి సరసన లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయని పాత్ర పోషించి యువ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు పెద్ద పెద్ద స్టార్ సెలబ్రిటీల చిత్రాలకు పోటీగా నిలిచి స్వదేశీ ప్రతిభ బలంగా నిలబడగలదు అని నిరూపించింది ఈ ముద్దుగుమ్మ. విషయంలోకి వెళ్తే.. సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే.



# మెగా సుప్రీం సంబరాల ఏటిగట్టు పీటర్‌హెయిన్‌తో కీలక షెడ్యూల్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ పాన్‌ఇండియా మూవీ సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి ) పీటర్ హెయిన్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్స్ తో కీలక షెడ్యూల్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి) కీలకమైన షూటింగ్ షెడ్యూల్ లోకి ఎంటరైయింది. రోహిత్ కెపి దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించిన ఈ చిత్రం 125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇది సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. సెప్టెంబర్ మధ్యలో ప్రారంభమయ్యే అప్ కమింగ్ షెడ్యూల్‌లో పీటర్ హెయిన్ కొరియోగ్రఫీ చేసిన అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటుంది.

పవర్ ఫుల్ విలన్ పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో సాయి దుర్గ తేజ్ తలపడతారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సిజిఐ వర్క్ కూడా వేగంగా జరుగుతోంది. సాయి దుర్గ తేజ్ గత రెండు సంవత్సరాలుగా 'సంబరాల ఏటి గట్టు' కోసం అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ పాత్రకు అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. మొదట దసరా సందర్భంగా విడుదల చేయాలని అనుకున్నా, ఇండస్ట్రీ సమ్మె కారణంగా రిలీజ్ వాయిదా పడింది. త్వరలోనే మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.

హనుమాన్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఎస్‌వైజి ఒకటిగా నిలుస్తోంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న సంబరాల యేటి గట్టు పాన్‌ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది.తారాగణం: సాయి దుర్గ తేజ్, ఐశ్వర్య లక్ష్మీ, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవికృష్ణ.

# ఎక్స్‌ట్రార్డినరీ ఫాంటసీ విజువల్ వండర్ "మిరాయ్"


టిజి విశ్వప్రసాద్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా విజువల్ వండర్ మిరాయ్. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథ మీరు చేయడానికి కారణం?**

నాకు చిన్నప్పుడు చందమామ కథలు, అమరచిత్ర కథలు అంటే చాలా ఇష్టం. ఆ కథలన్నీ కూడా మన రామాయణ మహాభారత ఇతిహాసాలకి కనెక్ట్ గా ఉంటాయి. మిరాయ్ కూడా అద్భుతమైన ఫాంటసీ అడ్వెంచర్. చరిత్రతో పాటు ఫిక్షన్ కూడా బ్లెండ్ అయి ఉంది. కార్తీక్ కథ చెప్పగానే చాలా నచ్చింది. అశోకుడు మొత్తం జ్ఞానాన్ని 9 పుస్తకాల్లో నిక్షిప్తం చేశాడు. అందులో వాటి రక్షణ ఎనిమిది మంది యోధులకు ఇస్తాడు. ఒక పుస్తకం మాత్రం ఒక ఆశ్రమానికి ఇస్తాడు.

**ఆ పుస్తకాల ప్రాధాన్యత ఏమిటి?**వాటి గురించి హీరో,విలన్ ఎలాంటి పోరాటం చేశారనే అద్భుతంగా వుంటుంది.తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. థాయిలాండ్ లో యాక్షన్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అలాగే మనోజ్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. చాలా అనుభవం వున్న నటీనటులు ఇందులో చాలా ముఖ్యమైన పాత్రలు పోషించారు. మిరాయి ఒక తల్లి సంకల్పంతో ముడిపడిన కథ, ఆ సంకల్పం ఏమిటనే తెరపై అద్భుతంగా వచ్చింది.

**కార్తీక్ బ్రిలియంట్ సినిమాటోగ్రాఫర్. తనకిలోకేషన్‌లో ఏం కావాలి?** సెట్లో ఏం ఉండాలి, ఏవి గ్రాఫిక్స్ లో ఉండాలనే ఫుల్ క్లారిటీ ఉంది. ఈ సినిమాలో లోకేషన్స్, గ్రాఫిక్స్ ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి.ఫాంటసీలో ప్రీమియర్స్‌వేసే ఆలోచన ఉందా?డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాలి.

**ఈ సినిమాకి మీరు చాలా ఇన్వాల్వ్ చేసినట్టుగా అనిపిస్తోంది?**నేను డీప్ గా ఇన్వాల్వ్ అయిన చేసిన సినిమా ఇదే. బిగ్ కాన్వాస్ ఉన్న సినిమా ఇది శ్రీరాముల వారు కనిపించడానికి మంచి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉంటుంది. అది థియేటర్స్ లో చాలా మంచి ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

**రాజాసాబ్ గురించి?**

రాజాసాబ్ జనవరి 9న వస్తుంది. కాంతార2 తో ట్రైలర్ రిలీజ్ చేస్తున్నాం. ప్రభాస్ గారికి బర్త్ డే కి ఫస్ట్ సింగిల్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నాం.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

తెలుసు కదా నెక్స్ట్ మంత్ వస్తుంది. తర్వాత మోగ్లీ ఉంటుంది.

# పేద బాలికల రక్షణ కోసం..

**జలుబు దగ్గర్నుంచి ఏ చిన్న అనారోగ్యమొచ్చినా బయటకు చెబుతాం. కానీ నెలసరి సమస్యల్ని మాత్రం రహస్యంగా దాచడానికే చేస్తాం. ఈ పరిస్థితిలో మార్పు తేవాలనుకుంది విశ్వనాథుల మౌనిక. 'సాక్ష్య' పేరుతో సంస్థను ప్రారంభించి, ఆ దిశగా కృషి చేస్తోంది కూడా !**




ఓసారి కళాశాలలో రుతుస్రావమైంది. దుస్తులకు మరకలు అంటడం చూసి, 'బ్యాగో గొడుగో అడ్డు పెట్టుకుని వెళ్లు' అని స్నేహితులు సలహా ఇచ్చారు. అప్పుడే జ్వరం, జలుబు ఇలా ఏదొచ్చినా బయటకు చెబుతాం. మరి నెలసరి, దానికి సంబంధించిన సమస్యలను ఎందుకు దాయాలి? చిన్న దెబ్బ తగిలి రక్తమొస్తే అయ్యో అంటారు కదా! దీన్ని మాత్రం ఎందుకు పట్టించుకోరు? ఇలా ఎన్నో సందేహాలు. ప్రతి అమ్మాయీ ఒప్పందం ధైర్యంగా మాట్లాడినప్పుడే పరిస్థితిలో మార్పు వస్తుంది. అందుకోసం ఏదైనా చేయాలనుకున్నా. మాది నల్గొండ జిల్లా నకిరేకల్. అమ్మానాన్నలు రమాదేవి, వజ్రాచారి. పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివా. ఆపై బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తిచేశా. ప్రస్తుతం 'యాగ్లోటెక్' అనే అంకుర సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగంలో చేరాక నా లక్ష్యంపై దృష్టిపెట్టా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బాలికల సురక్షిత జీవనమే లక్ష్యంగా మూడేళ్ల క్రితం



'సాక్ష్య' ప్రారంభించా. మా సంస్థ, సోషల్ యాక్టివిస్ట్ శ్రీపాది నందన్, ఓ ఎన్‌జిఒ, కొందరు స్నేహితులతో కలిసి దీన్ని నిర్వహిస్తున్నా. సాక్ష్య ద్వారా నల్గొండ జిల్లా నకిరేకల్, తాటికల్, మంగళపల్లి, చందుపట్ల పాఠశాలల్లోని ప్రభుత్వ విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్లు ఉచితంగా అందజేస్తున్నాం. ఏటా రెండుసార్లు సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశాం. ఇవి పాఠశాల హెచ్‌ఎం, ఓ ఉపాధ్యాయురాలి ఆధ్వర్యంలో ఉంచుతాం. బాలికలు అవసరమైనప్పుడు వాటిని తీసుకోవచ్చు. ఏటా ఒక పాఠశాలను పెంచుకుంటూ వెళ్లాలనేది లక్ష్యం. ఇందుకు అవసరమయ్యే నిధులు మా వేతనాల నుంచే సమకూర్చుతున్నాం. ఇవేకాదు, నెలసరి సందేహాలనూ తీరుస్తున్నాం. తొలిరోజుల్లో విద్యార్థినులు మాట్లాడటానికే సంకోచించేవారు. ఎన్నో ప్రయత్నాల తరవాత వారిలో మార్పు కనిపిస్తోంది. లైంగిక వేధింపులు, గుడ్, బ్యాడ్ టచ్ వంటివాటిపై అవగాహన కల్పిసునతన్నా. వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేసేలానూ వారికి సిద్ధం చేయాలనుకుంటున్నా. నెలసరి ఆరోగ్యం, బాలికలపై హింస, లైంగిక వేధింపుల నిరోధంపై 'మెలడీస్ అండ్ హారోమనీస్', సౌండ్ ఆఫ్ సైలెన్స్'అనే పుస్తకాలు కూడా రాశాను. ఈ క్రమంలో అవార్డులూ అందుకున్నా. సాక్ష్య పేరు వింటే ఆప్యాయత, భద్రత, ఆరోగ్యం గుర్తుకు వచ్చేలా సంస్థను తీర్చిదిద్దాలన్నది నా ఆశయం. ◻

# వాస్తవికతకు దగ్గరగా పెయింటింగ్స్



కొన్ని సీనరీస్‌ని చూస్తే.. అది ఫొటోనా? లేదంటే కుంచె పట్టి చేత్తో గీసిన చిత్రమా? అనేది పోల్చుకోలేం. వాస్తవికతకు అంత దగ్గరగా ఉంటాయి బహార్ ఆనంద్ వేసిన బొమ్మలు కూడా!. అందుకే విదేశీయులు సైతం ఆమె వేసిన చిత్రాలపై ముచ్చట పడుతుంటారు. తమ మనసులోని ఆలోచనల్ని పంచుకుంటూ కస్టమైజ్డ్ పెయింటింగ్స్ వేయించుకుంటారు. ఈ గుర్తింపే తన కెరీర్ దిశను మార్చేసిందంటోంది యంగ్ పెయింటర్. మొదటి ప్రదర్శన రంగంలోకి అడుగుపెట్టాలని ఆమె. ఇంతకీ తన కెరీర్‌ని మలుపు తిప్పిన గోల్డెన్ ఛాన్స్ ఏమిటో తెలుసుకుందాం..

ప్రైజులన్నీ ఆమెకే! బహార్‌ది ఢిల్లీ. ప్రతి ఒక్కరికీ చిన్నతనం నుంచి ఏదో ఒక అభిరుచి ఉన్నట్లు.. తానూ పెయింటింగ్ అంటే ఎంతో ఇష్టపడింది. ఈ మక్కువతోనే స్కూల్లో జరిగే ఆర్ట్ పోటీల్లో పాల్గొని.. ప్రైజులన్నీ తానే సొంతం చేసుకునేది. స్కూల్లో ఓసారి భవిష్యత్ లక్ష్యాలు, ఆశయాల గురించి పిల్లలందరినీ అడిగారు టీచర్లు. నేను ఆర్టిస్టన్నవుతా అని చెప్పా. దాంతో కొందరు టీచర్లు కీప్ ఇట్ అప్ అని ప్రోత్సహిస్తే. మరికొంతమంది 'ఇది విలువైన కెరీర్ కాదు.. దీని ద్వారా డబ్బు ఎక్కువగా సంపాదించడం' అంటూ నిరుత్సాహపరచాలని చూశారు. అయినా అవేవీ పట్టించుకోకుండా ముందు పై చదువులపై దృష్టి పెట్టా. కామర్స్ డిగ్రీ పూర్తిచేశా. ఇలా ఒవైపు చదువు కొనసాగిస్తూనే.. మరోవైపు నా మనసులో వచ్చిన ఆలోచనల్ని కాన్వాస్‌పై పెట్టి అందమైన చిత్రాలుగా మలిచేదాన్ని..

అంటోంది బహార్.

**ఆ పెయింటింగ్‌తో మలుపు!** పిల్లలకు నచ్చిన రంగంలో ప్రోత్సహిస్తే అందులో వారు అద్భుతాలు సృష్టించ గలరు. బహార్ విషయంలోనూ ఇది నిరూపిత మైంది. తనకు పెయింటింగ్‌పై ఉన్న ఇష్టాన్ని తన తల్లిదండ్రులు గుర్తించారని.. వాళ్ల ప్రోత్సాహం వల్లే తాను ఈ రంగంలో రాణించగలుగుతున్నానని చెబుతోంది యంగ్ ఆర్టిస్ట్. "పెయింటింగ్‌పై నాలో ఉన్న మక్కువను గుర్తించిన మా నాన్న ఓసారి నాకో పరీక్ష పెట్టాడు. విక్టోరియన్ స్టైల్ డ్రాయింగ్ రూమ్‌లో డ్యాన్స్ చేస్తోన్న ఓ మహిళ ఫొటో గీయమని అడిగారు. నిజానికి



పెద్ద కాన్వాస్పై నేను గీసిన తొలి చిత్రమిదే! అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ఎంతోమంది లైక్ చేశారు. అప్పుడు నా ట్యాలెంట్ ఏంటో నాకు అర్థమైంది. దాంతో అప్పటిదాకా జిఎంఎటి రాసి ఎంబిఎ చేద్దామనుకున్న నేను ఆ ఆలోచనను పక్కన పెట్టి ఆర్టిస్ట్‌గా ఎదగాలను కున్నా. దీన్ని నా కెరీర్‌గా మార్చుకోవాలన ుకున్నాను. ఈ క్రమంలోనే ఇన్‌స్టాలో ప్రత్యేకంగా ఓ పేజి తెరిచి.. అందులో నేను వేసిన పెయింటింగ్స్ ఫొటోల్ని పోస్ట్ చేయడం ప్రారంభించా అని చెబుతోంది బహార్.

**వాస్తవికతకు దగ్గరగా..!** వాస్తవికతకు దగ్గరగా పెయింటింగ్స్ వేయడంలో ఆరితేరింది బహార్. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే పెయింటింగ్ ఫొటోలు, వీడియో ఇందుకు నిదర్శనం. అయితే అభిరుచులకు అనుగుణంగా బొమ్మలు గీయడమే కాదు.. వాటిని జాగ్రత్తగా వాళ్ల దగ్గరికి చేర్చడంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందామె. బొమ్మలు వేయడం ఒకెత్తయితే.. వాటిని ప్యాకింగ్ చేయడం మరో ఎత్తు. ఈ పర్యావరణహిత ప్యాకింగ్ ప్రాధాన్య మిస్తున్నా. పెయింటింగ్ కొలతల్ని బట్టి ప్రత్యేకంగా తయారుచేసిన చెక్క బాక్సుల్లో వాటిని ప్యాక్ చేసి కస్టమర్లకు చేరవేస్తున్నా. నేను వేసే పెయింటింగ్స్ కస్టమర్ల వ్యక్తిత్వాన్ని, వారి దృష్టి కోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఇంటి అలంకరణతో పాటు వాణిజ్య సముదాయాల్లో అందాన్ని జోడించి ఆయా థీమ్స్‌ని బట్టి చిత్రాలను గీస్తున్నా.. పెయింటింగ్ నాలో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇదే నా ఒత్తిడి బస్టర్ కూడా! ఇలా ప్రతి ఒక్కరికీ నచ్చిన యువత దృష్టి పెడితే కెరీర్‌లో ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారు.. అంటూ తన మాటలతోనూ నేటికీ స్ఫూర్తి నింపుతోంది బహార్. ఇలా తన వ్యాపకాన్నే వ్యాపారంగా మలచుకొని ప్రస్తుతం లక్షలు ఆర్జిస్తోందీ యువ పెయింటర్. ◻

# పిల్లల కోసం ఇవి అడగాలి !

**పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చే దాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలంటారు** పెద్ద వాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం



వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించి ఏ విషయాలు అడగాలో తెలుసుకుందాం..

**ఏడాది లోపు..** చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? ఈ విషయంలో ఏవైనా నియామాలు పాటించాలి?

- బేబి సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- .డైపర్లను వాడచ్చా? ఒకవేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసారి మార్చాలి?
- పాపాయికి విటమిన్ డి సరి పడినంత అందు తోందని ఎలా తెలుసుకోవాలి?



ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?

- బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

1-4 ఏళ్ల లోపు వారికి : పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?

- పాటీ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
- వయసుకు తగ్గ బరువు ఉందా?
- ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి. అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- . ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి.

వీటితోపాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. ◻

# అమ్మాయి టీనేజి దశలోకి చేరుతోందా?

**రజస్వల వయసుకి చేరవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం.** హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి



అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరువవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికీ ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం వంటివి చేస్తే మంచిది.



- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీసియంతో పాటు సి, ఇ, కె.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం.. ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.
- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మాయిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- . టీనేజ్‌లోకి ప్రవేశించే అమ్మాయిల్లో ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడక పోతే.. బాదం/కొబ్బరి/సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు, సెరల్స్, వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- . శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు, పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు. ◻

# మైక్రో ఫైబర్ జాగ్రత్తగా !

తడిని ఇట్టే పీల్చేసుకుంటుంది... జిడ్డుని వదలగొడుతుంది. సులువుగా శుభ్రం చేయొచ్చు... వంటి కారణాలతో మైక్రో ఫైబర్ క్లాత్ వినియోగం పెరుగుతుంది. పైగా ఎక్కువ కాలం మన్నుతాయి. రీయూజ్ చేసుకోవచ్చు కూడా... అందుకే, వీటిని వాడటానికి మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. చిన్న, సన్నటి ఫైబర్ వీటిని తయారు చేస్తారు. కిటికీలు, అద్దాలు, గాజులు, ఎలక్ట్రానిక్ పరిక రాలు, వంటగది, చెక్కఫర్నిచర్... వంటివాటికోసం ఈ మైక్రోఫైబర్ క్లీనింగ్ క్లాత్‌లను వినియోగించుకోవచ్చు.



ఇవి గీతలు పడకుండా చేయడమే కాదు, దుమ్ము, ధూళితో పాటు గ్రీజు మరకల్నీ త్వరగా వదిలివేస్తాయి. తడి, పొడి... రకాలుగా దీన్ని ఉపయోగించొచ్చు. అయితే, ఆ తర్వాత వాటిని సరిగా ఉతకకపోతే మాత్రం వృద్ధి చెందే అవకాశం ఉంది. అందుకే, పని అయ్యాక ప్రతిసారీ వేడి నీళ్లల్లో కాస్త వంటసోడా వేసి వాష్ చేయండి. అయితే, వేరే వస్త్రాలతో వీటిని కలపొద్దు. అలానే కఠిన రసాయనాలతో కాకుండా సహజ క్లీనర్లతో శుభ్రం చేయడం వల్ల ఐక్రోప్లాస్టిక్‌ని విడుదల చేయకుండా అడ్డుకోవచ్చు. .◻

# గచ్చును ఇలా శుభ్రం చేయాలట !

**వర్షాకాలంలో బయటి** నుంచి ఇంటికొచ్చే వాళ్ల కాళ్లకు అంటుకొని బురద, క్రిములు.. ఇంట్లోకి చేరతాయి. అందులోనూ నేలపై అంటుకున్న మురికి, మరకలు ఓ పట్టాన వదలవు. అందుకే ఈ రోజుల్లో ఇంట్లోని ఫ్లోర్ని శుభ్రం చేయడం వల్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది, ఇంటిని క్రిమిరహితంగా మార్చుకోవచ్చంటున్నారు. అదెలాగో చదివేద్దామా?! తేమ పీల్చుకోకుండా... వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనితో ఫ్లోర్ చెమ్మగా మారుతుంది. సోపెన్, గ్రానైట్ తరహా ఫ్లోర్ అయితే ఈ విషయంలో కాస్త జాగ్రత్త పడాల్సి ఒదే.. ఎందుకంటే వీటికి తేమను పీల్చుకునే గుణం ఎక్కువగా ఉంటుంది. ఏదైనా మరక అయితే అది వెంటనే



గట్టిపడిపోతుంది. ఇక దాన్ని వదిలించుకోవడం కష్టమవుతుంది. అందుకే వాటిపై మార్బుల్ సీలర్ వేయడం మంచిది. ద్రవరూపంలో ఉండే దీన్ని మెత్తటి రంగు బ్రష్ లేదా శుభ్రమైన వస్త్రం సాయంతో అప్లై చేస్తే సరిపోతుంది. లేదా ఫ్లోర్ పాలిషింగ్ చేయించడం ద్వారా కూడా తేమను పీల్చుకునే గుణాన్ని తగ్గించవచ్చు.

**వేడినీటితో...** వర్షాకాలంలో రోడ్ల పైకి చేరే మురుగు నీటి కారణంగా హానికారక క్రిములు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. అందుకే రోజూ ఇంట్లోని ఫ్లోర్‌ని శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం అప్పుడప్పుడూ ఫ్లోర్‌ని వేడినీటితో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నూలు వస్త్రం లేదా స్పాంజ్‌తో తుడిచేస్తే సరిపోతుంది. దీనికోసం ఫ్లోర్ క్లీనర్లను సైతం ఉపయోగించచ్చు. సాధారణ లేదా టైల్స్ ఉన్న ఫ్లోర్ విషయంలో ఈ రెండు చిట్కాలను పాటించవచ్చు. అదే మార్బుల్ ఫ్లోర్ అయితే.. వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా తయారుచేసిన మార్బుల్ ఫ్లోర్ క్లీనర్లు ఉపయోగిం చడం మంచిది. వీటివల్ల మార్బుల్ నాణ్యత దెబ్బ తినకుండా జాగ్రత్త పడచ్చు. అలాగే వెనిగర్, నిమ్మ, అమ్మోనియా వంటి వాటిని మార్బుల్ ఫ్లోర్ శుభ్రం చేయడానికి ఉపయోగించకపోవడమే మంచిది.



**కిచెన్‌లో ఇలా..** ఇంట్లో మిగిలిన గదులన్నింటిలోనూ నేలను శుభ్రం చేయడం ఒకెత్తయితే.. కిచెన్‌లో ఫ్లోర్‌ను శుభ్రం చేయడం మరో ఎత్తు. వంట చేసేటప్పుడు చిందే నూనె కారణంగా అక్కడి టైల్సే కాదు.. ఫ్లోర్ కూడా జిడ్డుగా తయారవుతుంది. కాబట్టి దీన్ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. దీనికోసం పావు బకెట్ వేడినీళ్లలో అరకప్పు వెనిగర్ వేసి మిశ్రమంగా తయారుచేయాలి. దీనిలో మాప్‌ను ముంచి నేలను శుభ్రం చేయాలి. ఆపై పొడి వస్త్రంతో తుడిచేస్తే సరిపోతుంది. వంట చేసేటప్పుడు పొరపాటున నూనె కిందపడిపోతే దానిపై పేపర్ టవల్ వేయాలి. ఇది నూనెను పీల్చేసుకుంటుంది. ఆ తర్వాత మెత్తటి వస్త్రాన్ని ఫ్లోర్ క్లీనర్‌లో ముంచి తుడిస్తే జిడ్డు త్వరగా వదిలిపోతుంది. .◻

# భక్తుడి కోసం భగవంతుడు


ఆధ్యాత్మికం

భగవంతుడు భక్తప్రియుడు. భాగవతుల హృదయమే ఆయనకు మందిరం. తనను నమ్మిన వారిని తప్పకుండా రక్షిస్తాడు. పురాణేతిహాసాలు ఈ విషయాన్ని కథల రూపంలో మనసుకు హత్తుకునేలా వివరించాయి. భక్తులందరూ భగవంతుడికి కన్నబిడ్డలే. ఎలాంటి విభేదాలూ ఉండవు. భక్తుడికీ, భగవంతుడికీ నడుమ ఏవీ అడ్డురావు. ఎవరిని, ఎప్పుడు ఏ విధంగా ఆదుకోవాలో స్వామికి బాగా తెలుసు. రామదాసు, కనకదాసు-ఇద్దరూ భక్తులే. ఒకరు రాముణ్ణి, ఇంకొకరు కృష్ణుణ్ణి నమ్ముకున్నారు. ఉడుపి బాలకృష్ణుణ్ణి కనులారా చూసి ఆనందించాలి అనుకున్న కనకదాసు బయల్దేరాడు. ఆనాటి ఆచారాలను బట్టి ఆయనకు దేవాలయ ప్రవేశం కలగలేదు. జాత్య హంకారులు కనకదాసును, కట్టేసి, కనీసం నోరారా శ్రీకృష్ణుని పిలవడానికి వీల్లేకుండా హింసించారు. అయినా కనకదాసు వెనకాడలేదు. గళమెత్తి పాడాడు. ప్రహ్లాదకుమారుణ్ణి తండ్రి హిరణ్యకశిపుడు 'ఏడీ శ్రీహరి' అని గర్జించగా.. ఇందు గలడు, అందు లేదు అనే సందేహం లేకుండా స్తంభం లోంచి నరహరిగా ప్రత్యక్షమయ్యాడు సర్వాంతర్యామి అయిన శ్రీహరి. లోకకంటకుడైన హిరణ్యకశిపుని తుదముట్టించి, తన భక్తుణ్ణి రక్షించాడు. దేవతలు ఆనందంతో పూలవర్షం కురిపించారు. ఇక గజేంద్రుడు మొసలినోట చిక్కి నువ్వే నాకు దిక్కు అని మొరపెట్టుకున్నాడు. వెంటనే వైకుంఠం నుంచి హరి దిగివచ్చి ఏనుగును మొసలి బారినుంచి రక్షించి, మోక్షప్రాప్తి కలిగించాడు. కనుకదాసు కూడా ఆ గజేంద్రుడిలా నీవే శరణని ప్రార్థించాడు. దేవా! తలుపు తీసి, నీ దర్శనభాగ్యం కలిగించు అని ఎలుగెత్తి పిలిచాడు. ఆలయంలో ఘనంగా పూజలు జరుగుతున్నాయి. ఇంతలో ఒక వింత జరిగింది. అహంకారాల అడ్డు గోడ బద్దలయ్యింది. స్వామి వెనుదిరిగి కనుకదాసుకు దివ్యరూప సందర్శనం ప్రసాదించాడు. కరిరాజు కోసం హడావుడిగా విష్ణువు బయల్దేరినప్పుడు.. వైకుంఠపురంలోకి పరివారం అంతా కదిలి వచ్చినట్లు ఉడుపి క్షేత్రంలోని కృష్ణ విగ్రహం తిరిగిన దిశలో హారతి పళ్లేలు, తీర్థప్రసాదాలు మలుపు తిరిగాయి. గుడి గంటలు గణగణమోగాయి. భక్తి మహిమ ప్రపంచానికి మరోసారి నిరూపిత మైంది. భక్తి ఉన్నచోట జ్ఞాన వైరాగ్యాలూ ఉంటాయి. భక్తులు జీవన్ముక్తులు అవుతారు. ◻

# పులియబెట్టే మూతలు !



కొంత మంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం.. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్టడానికి మూతలు అందుబాటులోకి వచ్చాయి. వీటినిఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ



సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి. ◻

## టీమిండియాకు షాక్
# ఒక్కొక్కరూ ఔట్
### 4 నెలల్లో ఐదుగురు రిటైర్మెంట్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర కొనసాగుతోంది. నాలుగు నెలల్లో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఈ ఏడాది జనవరి 10న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు. అలాగే భారత వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇక భారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ



కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. తాజాగా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈ నెల 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో, చివరి టెస్ట్ డిసెంబర్‌లో, చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.



ఆట

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
### క్వార్టర్ ఫైనల్స్‌కు
# నిఖత్ జరీన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన మహిళల 51 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన యుమా నిషినాకాను 5-0 తేడాతో ఓడించింది. 29 ఏళ్ల ఆమె తొలి రౌండ్‌లో ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొంది కానీ నిషినాకా తన లయకు అంతరాయం కలిగించలేకపోయింది. జపాన్ బాక్సర్ మితిమీరిన క్లించింగ్‌కు రెండు పెనాల్టీ పాయింట్లు కూడా అందుకుంది. ఇది ఈ సంవత్సరం నిఖత్ యొక్క మొదటి అంతర్జాతీయ పోటీలో విజయం. కాగా మరో ముగ్గురు భారత మహిళా బాక్సర్లు పోడియం చేరుకోవడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉన్నారు. పురుషుల ఈవెంట్ 60 కిలోల విభాగంలో సచిన్, 75 కిలోలలో సుమిత్, 90+ కిలోల విభాగంలో నరేందర్ అందరూ తమ తమ పోటీలలో ఓడిపోవడంతో వారి ప్రచారం ముగిసింది. సచిన్ 1-4 తేడాతో కజకిస్తాన్‌కు చెందిన బిబార్స్ జెక్సెన్ చేతిలో ఓడిపోయాడు, సుమిత్ బల్గేరియాకు చెందిన రామి కివాన్ చేతిలో 0-5 తేడాతో, నరేందర్ 1-4 తేడాతో ఇటలీకి చెందిన డియోగో లెంజీ చేతిలో ఓడిపోయాడు. మహిళల 65 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో, నీరజ్ ఫోగట్ ఇంగ్లాండ్‌కు చెందిన సచా హిక్కీపై ధైర్యంగా పోరాడింది. కానీ 2-3 తేడాతో ఓడిపోయింది. నిఖత్ జరీన్ ఈ పోటీలో ముందుండడంతో, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకోవడం రికార్డని చెప్పవచ్చు.

### వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..
## క్వార్టర్ ఫైనల్స్‌కు జైస్మిన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ అస్తానా బంగారు పతక విజేత, భారత్ బాక్సర్ జైస్మిన్ లంబోరియా రెండుసార్లు ఒలింపియన్ బ్రెజిల్‌కు చెందిన జుసిలెన్ సెర్క్వేరా రోమియుపై ఆధిపత్య విజయంతో క్వార్టర్ ఫైనల్ స్థానాన్ని బుక్ చేసుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 57 కిలోల విభాగంలో జైస్మిన్ రోమియోను మట్టి కరిపించింది. భారత బాక్సర్ గట్టి పోరాటం తర్వాత విజయం సాధించింది. లివర్‌పూల్‌లో, జైస్మిన్ మూడు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి 5-0 తీర్పును సాధించింది. దీంతో ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఇక ప్రపంచ బాక్సింగ్ కప్ రజత పతక విజేత అభినాష్ జామ్వాల్ కూడా పురుషుల 65 కిలోల రెండవ రౌండ్‌లో మెక్సికోకు చెందిన హ్యూగో బారన్‌పై 5-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని సజీవంగా ఉంచుకున్నాడు.

అయితే, మహిళల 54 కిలోల బరువు విభాగంలో సాక్షి 16వ రౌండ్‌లో టర్కీకి చెందిన హాటిస్ అక్బాస్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో ఆమె ముగింపు పలికింది. పురుషుల 80 కిలోల విభాగంలో జోర్డాన్‌కు చెందిన హుస్సేన్ ఇయాషైష్‌ను ఓడించి భారత్‌కు చెందిన లక్ష్య చాహర్ క్లినికల్ ప్రదర్శనతో 16వ రౌండ్‌కు చేరుకున్నాడు. లక్ష్య దూకుడుగా బౌట్‌ను ప్రారంభించినా జోర్డాన్ ఆటగాడు రెండవ రౌండ్‌లో అంతరాన్ని తగ్గించగలిగాడు. అయితే, మూడవ రౌండ్‌లో భారత ఆటగాడు 5-0 ఆధిక్యతతో విజయం సాధించాడు.

### గ్రాండ్ స్విస్: పసికూన చేతిలో
# గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025, చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా చేతిలో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలన ఓటమి చెందాడు. గ్రాండ్ స్విస్‌లో 5వ రౌండ్‌లో మిశ్రా చేతిలో పరాభవం చెందాడు. 16 ఏళ్ల మిశ్రాతో జరిగిన మ్యాచ్‌లో గుకేష్ డ్రాతో సరిపెట్టుకోకుండా, విజయం కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. అమెరికన్ అయిన మిశ్రా 12 సంవత్సరాల, 4 నెలల, 25 రోజుల వయసులో ఈ ఘనతను సాధించి చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే, గుకేష్ త్వరలోనే స్కోరును సమం చేశాడు. అయితే డ్రాతో సరిపెట్టుకోవడానికి నిరాకరించిన గుకేష్ దాడిని మిశ్రాపైకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో అతను కొన్ని తప్పులు చేయడంతో ఓటమిపాలయ్యాడు. మరోచోట, ప్రజ్ఞానంద రమేష్‌బాబు కూడా ఐదవ రౌండ్‌లో ఓడిపోయాడు. మథియాస్ బ్లూబామ్ తెల్లటి పావులతో అతనికి షాక్ ఇచ్చాడు. ఓపెన్ విభాగంలో మరో చోట, నిహాల్ సరిన్ లియోన్ మెండోంకాతో జరిగిన అఖిల భారత పోరులో తన దేశ సహచరుడిని తెల్లటి పావులతో ఓడించి విజయం సాధించాడు. అర్జున్ ఎరిగైసి తెల్లటి పావులతో నికితా విటియుగోవ్‌పై కూడా విజయం సాధించగా, అభిమన్యు పురాణిక్ అధిక రేటింగ్ పొందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌ను ఓడించాడు. మరోవైపు ఇటీవల గ్రాండ్‌మాస్టర్‌గా పట్టాభిషేకం చేసిన దివ్య దేశ్‌ముఖ్, అదే సమయంలో షంసిద్దీన్ వోఖిడోవ్ చేతిలో ఓడిపోయింది.



## నేషన్స్ కప్: ఒమన్‌పై భారత్ గెలుపు

**న్యూఢిల్లీ:** సిఎఎఫ్‌ఎలో నేషన్స్ కప్‌లో భారత్ చరిత్రలో తొలిసారి ఒమన్‌ను ఓడించింది. పెనాల్టీలతో భారత్ ఫుట్‌బాల్ జట్టు 3-2 తేడాతో ఒమన్‌ను ఓడించింది. నేషన్స్ కప్‌లో పెనాల్టీ షూటౌట్‌లో కెప్టెన్ గురుప్రీత్ సింగ్ సంధు అద్భుతమైన సేవ్ చేయడంతో భారత్ ఒమన్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. తజికిస్తాన్‌లో జరిగిన ఈ నేషన్స్ కప్‌లో అదనపు సమయంలో 1-1తో ముగిసిన తర్వాత పెనాల్టీలతో 3-2 తేడాతో ఉన్నత స్థానంలో ఉన్న ఒమన్‌ను ఓడించి, భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఉదాంత సింగ్ కుమామ్ 80వ నిమిషంలో చేసిన గోల్, జమీల్ అల్ యహ్మది 55వ నిమిషంలో చేసిన ఓపెనర్ ఆటను రద్దు చేసిన తర్వాత, 30 నిమిషాల అదనపు సమయం కూడా ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో భయంకరమైన పెనాల్టీ షూటౌట్ ద్వారా అంతా రద్దయింది. 96వ నిమిషంలో ఒమన్ డిఫెండర్ అలీ అల్ బుసైదికి రెడ్ కార్డు పడింది. పెనాల్టీలలో భారత్ తరపున లలియన్జువాలా చాంగ్టే, రాహుల్ భేకే, జితిన్ ఎంఎస్ గోల్స్ చేయగా, అన్వర్ అలీ స్పాట్‌కిక్‌ను సేవ్ చేసి ఉదాంత గోల్ చేయడంలో విఫలమయ్యాడు. ఇంతలో, ఒమన్ తరపున థాని అల్ రుషైది, ముహ్సేన్ అల్ గస్సాని మాత్రమే స్పాట్ కిక్‌లు సాధించారు. హారిబ్ అల్ సాది, అహ్మద్ అల్ కాబి తమ గోల్‌ను మిస్ అయ్యారు. అయితే గురుప్రీత్ సింగ్ సంధు నాటకీయ రీతిలో జమీల్ అల్ యహ్మది నుండి ఆట చివరి కిక్‌ను సేవ్ చేశాడు. రెండు జట్లు దాదాపు సమాన సంఖ్యలో అవకాశాలను పంచుకున్నాయి. భారత్ ఆడటం ప్రారంభించి వింగ్స్‌పై విక్రమ్ ప్రతాప్ సింగ్, లలియన్జువాలా చాంగ్టే ద్వారా ఎదురుదాడులు ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో పునఃప్రారంభమైన 10 నిమిషాల్లోనే గోల్ చేశాడు. రాహుల్ భేకే 80వ నిమిషంలో వేసిన లాంగ్ త్రోను డానిష్ ఫరూఖ్ హెడ్ ద్వారా ఫార్ పోస్ట్ వైపు ఫ్లిక్ చేశాడు, ఉదాంత వేగంగా వచ్చి సహజంగానే హెడర్ కొట్టి నెట్‌లోకి దూసుకెళ్లి గోల్ చేశాడు. ఇక అదనపు 30 నిమిషాల్లో భారత్ షూటౌట్‌లో 2-0 ఆధిక్యంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.



# తులం 1.10 లక్షలు



### బులియన్ చరిత్రలో కనివినీ ఎరుగని బంగారం రికార్డు ధరలు.. అదే దారిలో వెండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో బంగారం ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. అమెరికా సుంకాలు, రష్యా అమెరికా యుద్ధం, నేపాల్ హింస వంటి వాటిప్రభావం బులియన్‌మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లు సైతం ఈ వారంలో నత్తనడకలనే నడిచాయి. దీనితో ఇన్వెస్టర్లుసురక్షిత మార్గంగా బంగారంపై పెట్టుబడులను ఎంచుకున్నారు.

మంగళవారంక్కొరోజే తులం బంగారం లక్షా 10 వేలకు చేరింది. యాక్సిస్ మూచువల్‌ఫండ్ నివేదికలను అనుసించి చూస్తే 2025లో గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ఔన్స్‌కి అంతర్జాతీయ మార్కెట్‌లో 3475 డాలర్లుగా ఉందని, వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 40 డాలర్లుగా నడుస్తోంది. ఈ రెండు విలువైన ఖనిజాలు కూడా ఏటికేడాది చొప్పున 35నుంచి 45శాతం పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లుకూడా సురక్షిత విభాగాలనే ఎంచుకోవడంతో ఇపుడు బంగారం,వెండిపై పెట్టుబడులు పెరిగిపోయాయి. ఫెడ్‌రిజర్వుకూడా వడ్డీరేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు కూడా బులియన్ మార్కెట్‌ను ప్రభావితంచేసాయి. డాలర్ సూచీలో గడచిన ఫిబ్రవరి నుంచి 110 పాయింట్లు డాలర్ తగ్గి 99.7కి చేరింది. అమెరికా వ్యవసాయేతర గణాంకాలు కూడా నిరాశగా ఉన్నాయి. కేవలం 73 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. 1.25 లక్షలమంది లక్ష్యం అయితే అధిగమించలేకపోయింది. దీనికితోడు డాలర్ మరింత క్షీణించగలదన్న అంచనాలు కూడా పెరగడంతో ఇపుడుబంగారంపై పెట్టుబడులు ఒక్కటే మార్గం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు. డాలర్ క్షీణిస్తే బంగారం చౌకధరలకు మళ్లుతుందని ఇతర కరెన్సీల ఇన్వెస్టర్లుకూడా ఇపుడు ఇలాంటి అంశాలపైనే ఫోకస్ ఎక్కువ పెంచుతారని నిపుణుల అంచనా. అమెరికా ద్రవ్యోల్బణం 2.7శాతంగా జులైలో నమోదయింది.

ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను 60 బేసిస్‌పాయింట్లవరకూ ఈఏడాదిచివరినాటికత గ్గించవచ్చని, సెప్టెంబరులోనే 80శాతం రేట్‌కట్ అవకాశాలున్నట్లు కరెన్సీ నిపుణుల అంచనా. రెండోత్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతంపెరిగి 1249 టన్నులకు చేరింది. ఈటీఎఫ్‌లలో కూడా మొదటి అర్ధభాగంలోనే 400 టన్నులవరకూ పెట్టుబడులుపెట్టారు. కేంద్ర బ్యాంకులు నికరంగా 166 టన్నులు అదనంగా కొనుగోలుచేసారు. ఆభరణాలు వార్షిక పద్ధతిలోచూస్తే 357 టన్నులు వినియోగించారు. పారిశ్రామికంగా కూడా 680 మిలియన్ ఔన్సుల వినియోగం జరిగింది.



## జేన్‌స్ట్రీట్ అప్పీళ్లను స్వీకరించిన శాట్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సెక్యూరిటీస్ అప్పిలేట్‌ట్రిబ్యునల్ అమెరికాకు చెందిన జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థలు దాఖలుచేసిన అప్పీలును విచారణకు స్వీకరించింది. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సంస్థగా ఉన్న జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థల నిఫ్టీ బ్యాంకుసూచీ ఆధారంగా లొసుగులను పట్టుకుని అవకతవకలకు పాల్పడటంతో సెబీ జేన్‌స్ట్రీట్‌సంస్థను ట్రేడింగ్‌నుంచి సస్పెండ్‌చేసింది. దీనిపై ముగ్గురుసభ్యులున్న శాట్ బెంచ్ సెబీని ఇందుకు సంబంధించి మూడువారాల్లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వచ్చే విచారణను నవంబరు 18వ తేదీకి వాయిదావేసింది. దేశీయ డెరివేటివ్ మార్కెట్‌లో బోర్డు పరంగా సమస్యలున్నందున నవంబరు 18వ తేదీవరకూ విచారణకు అనుమతించింది. జేన్‌స్ట్రీట్ ప్రతినిధులు సెబీనుంచి వ్యక్తిగత విచారణకూడా ఈనెల 15వ తేదీకి వాయిదావేసింది. సెబీ తరపున సీనియర్ కౌన్సెల్ గౌరవ్ జోషి తన వాదనలు వినిపిస్తూ జేన్‌స్ట్రీట్ ఇప్పటికీ తన వివరణను సమాధానాన్ని దాఖలుచేయలేదని, జులై 3వ తేదీ వరకూ ఇవ్వకపోవడంవల్లనే ఎక్స్‌పార్టీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సంస్థ ట్రేడింగ్ యాక్సెస్‌ను సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సెబీ సంస్థ ఇందుకు సంబంధించి సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వలేదని గుర్తుచేసారు. జేన్‌స్ట్రీట్ తమ ట్రేడింగ్ వ్యూహాల వివరాలను సెబీకి ఇవ్వాలని, ముసాయిదా నివేదికలు, మీటింగ్స్ మినిట్స్, సర్క్యులర్ల విశ్లేషణ వంటివాటిని చేయడానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని వెల్లడించారు. అప్పిలెంట్ల తరపున హాజరయిన సీనియర్ కౌన్సెల్ డేరియస్ ఖంబాటా తన వాదనలో ఎన్ఎస్, సెబీ సమీకృత నిఘావిభాగం దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.

# పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఛార్జీల బాదుడు



**ముంబయి, సెప్టెంబరు 9:** ప్రభుత్వరంగంలో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. కొన్ని సేవలకు సంబంధించిన సర్వీస్ ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఛార్జీలను దసరా ముందు రోజు అంటే అక్టోబర్ 1 నుంచే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కొత్త మార్పుల్లో లాకర్ ఛార్జీలు, స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీలు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్, ఫెయిల్యూర్ ఛార్జీలు, నామినేషన్ ఛార్జీలు ఉన్నాయి. ప్రధానంగా లాకర్ తీసుకున్న వారిపై అదనపు భారం పడనుంది. బ్యాంకు ఉన్న ప్రాంతం, లాకర్ పరిమాణం వంటి కేటగిరీల ఆధారంగా లాకర్ ఛార్జీలను పెంచింది. 5 గ్రామీణ కేటగిరీల్లో 3 కేటగిరీలకు లాకర్ రేట్లను మార్చకుండా ఊరట ఇచ్చింది. అన్ని 5 సెమీ అర్బన్ కేటగిరీల్లో మాత్రం ఛార్జీలు పెంచేసింది. వీటితో పాటు అర్బన్, మెట్రో సిటీల్లోనూ ఛార్జీలు పెంచడంతో పాటు వేరు వేరుగా ఉంటాయని తెలిపింది. అలాగే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెల్యూర్ నెలవారీ ఛార్జీలను కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపింది. ప్రస్తుతం పీఎన్‌బీఐ ఒక్క ఇన్‌స్ట్రూమెంటుకు స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీ రూ.100గా ఉంది. అయితే, ఒకేసారి ఎక్కువ చెక్కులు జారీ చేస్తూ స్టాప్ పేమెంట్ రిక్వెస్ట్ చేసినట్లయితే ఆ ఛార్జీలు రూ.300లుగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు దానిని రూ.500 లకు పెంచారు. ఒక్క రిక్వెస్ట్ అయితే ఛార్జీలు రూ.100గానే ఉంటాయి 3 ఆపైన చెక్కులు జారీ చేసి రిక్వెస్ట్ చేస్తే మాత్రం ఇకపై రూ.500 పైన ఛార్జీలు కట్టాలి. లాకర్ పరిమాణం, బ్రాంచ్ ప్రాంతం బట్టి ఛార్జీలను పెంచింది పీఎన్‌బీ. వచ్చే సంవత్సరం రెంటు బకాయిలకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న లాకర్లకు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000గానే ఉంటారు. సెమీ అర్బణ్ ప్రాంతంలో అయితే రూ.1250 నుంచి రూ.1500లకు పెంచారు. ఇక అర్బన్, మెట్రో ప్రాంతాల్లో రూ.2000 స్థిరంగానే ఉంది. ఇక మధ్య స్థాయి పరిమాణం గల లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2200 నుంచి రూ.2500లకు పెంచారు. సెమీ అర్బణ్ అయితే రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారు. మెట్రో ప్రాంతాల్లో రూ.3500 నుంచి రూ.4 వేలకు పెంచారు. ఇక పెద్ద లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 నుంచి రూ.4 వేలకు పెంచారు. సెమీ అర్బన్ రూ.3 వేల నుంచి రూ.5000 చేశారు. అర్బన్ ఏరియాల్లో రూ. 6500గా నిర్ణయించారు. మెట్రో ప్రాంతాల్లో రూ.5500 నుంచి రూ.7 వేలకు పెంచారు. వీ లార్జ్ లాకర్ల ఛార్జీల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఏ మార్పు లేకుండా రూ.6000 గా ఉంది. సెమీ అర్బణ్ ప్రాంతంలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచారు. అర్బణ్ ఏరియాలో రూ.8500, మెట్రో ప్రాంతాల్లో రూ.9000 పెంచారు. ఇలార్జ్ లాకర్లు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, సెమీ అర్బణ్ రూ.10,500, అర్బణ్ ఏరియా రూ.11 వేలు, మెట్రోలో రూ.12 వేలుగా ఛార్జీలు పెంచారు. లాకర్ తీసుకునే సమయంలో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రామీ, సెమీ అర్బణ్ ప్రాంతాల్లో ఈ ఛార్జీలు రూ.200, అర్బన్ మెట్రో ప్రాంతాల్లో రూ.500గా ఉన్నాయి. కొత్త ఛార్జీల ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అన్ని సైజుల లాకర్లకు రూ.200, స్మాల్, మీడియం లాకర్లు అర్బణ్, మెట్రో ప్రాంతాల్లో అయితే రూ.500గా నిర్ణయించారు. ఇక అర్బణ్, మెట్రో నగరాల్లో లార్జ్, వెరీ లార్జ్, ఎక్స్ట్రా లార్జ్ లాకర్లకు రూ.1000కి పెంచారు. ఇక నామినేషన్ ఛార్జీలను రూ.100గా నిర్ణయించారు.

## స్టాక్ సూచీలకు టెక్ కంపెనీల జోష్



**ముంబయి, సెప్టెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబాక్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ సంకేతాలివ్వడంతో ఇన్ఫోసిస్‌షేర్లు రాణించాయి. టిసిఎస్, హెచ్‌సిఎల్ షేర్లుకూడా సూచీలకు మద్దతిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్లవద్ద లాభాల్లోప్రారంభం అయింది. రోజంతా అదేజోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్లవద్ద గరిష్టాన్ని చేరుకున్న సూచీ చివరకు 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ కూడా 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్దముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.10గా చెలామణి అయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, ఆదాని పోర్టులు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్,టిసిఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్ అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్‌షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పి, హ్యాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే జపాన్ ణిక్కీమాత్రం నష్టపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచముఉఉ బ్యారెల్‌ధర 66.55 డాలర్లవద్దట్రేడ్ అవుతుంటేబంగారం ఔన్స్ ఒక్కింటికి 3653.04 డాలర్లవద్ద కొనసాగుతోంది.



గ్లోబల్ ఇండియా

### భారీగా పెరగనున్న
# విమాన ఛార్జీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం భారం కస్టమర్లపై పడుతోంది. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకుంటే అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చున్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.